




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం | 27 ఏప్రిల్ 2025 | పేజీలు 11


# నక్కల మారి 'జిత్తు'లు..!

అనంతపురం విద్యుత్ శాఖలో ఆ "జిత్తు"ల మారి నక్క వ్యవహారం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ప్రధానంగా గత 18 సంవత్సరాల నుంచి విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో తిష్ట వేసుకుని కూర్చున్న ఆ ఉద్యోగిని కదిలించేందుకు కనీసం చర్యలు చేపట్టలేదు. దీనికి ప్రధాన కారణం విద్యుత్ శాఖలో వలపు వల వ్యవహారంలో ఇతను అత్యంత కీలకంగా వ్యవహరించడంతో అతనిని కనీసం టచ్ కూడా చేయలేని పరిస్థితి నెలకొంది.

అనంతపురం మేజర్ న్యూస్

## విద్యుత్ శాఖలో కీచక పర్వం


ఫెవికాల్ వీరుడి చీకటి బాగోతం వెనుక వలపువల

దొంగ బిల్లులతో విద్యుత్ శాఖలో దోపిడి

### ఎవరి వాటా వారిదే..






స్లాబ్ విత్ డ్రాయిల్స్ మరియు నాన్ స్లాబ్ ల విత్ డ్రాయల్స్ లలో కీలకంగా జిల్లాలో ఎక్కడ విత్ డ్రాయల్స్ జరిగిన ఇతనికి కమిషన్ కొట్టాల్సిందే. విత్ డ్రాయల్స్‌లో రూ.లక్షల కుంభకోణం. దీనిపైన అధికారులు ఎందుకు విచారణ చేయడం లేదు. విద్యుత్ శాఖ పరిధిలో జరుగుతున్న అనేక కార్యకలాపాలకు ఇతను కీలకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఇతని కనుసన్నలలోనే అనేక బిల్లులు చేతులు మారుతున్నాయని దీనికి ఇతను ప్రధానంగా ఉండడంతో తన ఇష్టం వచ్చినట్లుగా బిల్లులను వేసుకొని వాటిని యథేచ్ఛగా మింగేస్తున్నాడంటూ విమర్శిస్తున్నారు. ఇతర ఉద్యోగులను ఆస్థానానికి రాకుండా అడ్డుకోవడమే కాకుండా ఏకంగా 18 ఏళ్లుగా ఒకే సీటును కబ్జా చేసుకుని కూర్చున్నాడని కనీసం ఇతర ఉద్యోగులకు

**దొంగ బిల్లులతో ప్రభుత్వ ఖజానాకు గండి**

ఇందుకు ప్రధాన కారణం విద్యుత్ శాఖలో విధులు నిర్వహించే ఉద్యోగులను ఉన్నతాధి కారులకు వలపు వలగా విసరి మొత్తం వ్యవహారాన్ని చక్కబెడుతున్నాడు అంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే ప్రధాన కారణంగా అతను ఇక్కడి నుంచి వెళ్లకుండా మొత్తం వ్యవహారాన్ని చక్కబెడు తున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

03




రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వం

# ప్రథమ లక్ష్యం..

గోదావరి జలాలతో రాయలసీమ అభివృద్ధికి సీఎం ప్రత్యేక దృష్టి.

**మీడియా సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ, క్రీడా విభాగ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి.**

మడకశిర మేజర్ న్యూస్:

రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు నాయుడు ప్రథమ లక్ష్యం అని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక పట్టణంలోని పలు కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయన శనివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు రాష్ట్ర సంక్షేమం అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, గోదావరి జలాలను రాయలసీమకు మళ్లించి రాయలసీమ రైతులను ఆదుకోవడా నికి సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నా రన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలవరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.అక్టోబర్ రెండో తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా 50వేల కోట్లతో రాజధాని అమరావతి అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అదేవిధంగా 16500 డీఎస్సీ పోస్టులకు భర్తీ చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలపడంతో రాష్ట్రంలోని డీఎస్సీ అభ్యర్థుల కు మంచి అవకాశమన్నారు. మడకశిర నియోజకవర్గ రవాణా, క్రీడల శాఖల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

# కార్యరూపం దాల్చనున్న సీఎం హామీ..



కార్యరూపం దాల్చనున్న సీఎం హామీ..

ఎడారి ఛాయల నివారణపై డ్వామా లో ప్రత్యేక సమావేశం

రాష్ట్ర పరిశీలన బృందంతో విస్తృతస్థాయి చర్చ

క్షేత్రస్థాయిలో పర్యటించిన పరిశీలన బృందం

**రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాయదుర్గం నియోజకవర్గంలో ఎడారి నివారణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు. రాయదుర్గం నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర పరిశీలన బృందం సభ్యులతో స్థానిక డ్వామా కార్యాలయంలో ఆయన శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాయదుర్గం పరిధిలోని బొమ్మనహాల్, కనేకల్లు మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో ఏటికెడు ఇసుక దిబ్బలు 0.32 చదరపు కిలోమీటర్ల మేర విస్తరిస్తున్న నేపత్యంలో నివారణ చర్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నెమకల్లు పర్యటనలో ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు తీసుకెళ్లారు. వేదవతి, హగరి పరివాహక ప్రాంతాలు వేగవంతంగా ఎడారిగా మారిపోబోతున్నాయని, నివారణపై సమగ్ర అధ్యాయనం చేయించి చర్యలు తీసుకోవాలని కోరారు. కాలవ విజ్ఞప్తి మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దాంతో ప్రభుత్వం ఓ ప్రత్యేక పరిశీలన బృందాన్ని రాజస్థాన్కు పంపింది. ఎడారి నివారణకు అక్కడ తీసుకొంటున్న చర్యలపై ఈ బృందం అధ్యాయనం చేసింది. బృందం సభ్యులు శనివారం బొమ్మనహల్, కనేకల్లు మండలాల పరిధిలోని నాగేపల్లి, తుంబిగనూరు, గరుడచేడు, డి. హెన్నూరు ప్రాంతాల్లో మేటవేసిన ఇసుక దిబ్బలను పరిశీలించింది. స్థానికంగా ఎడారి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశాన్ని పరిశీలించింది. బృంద సభ్యులు ఉపాధిహామీ పథకం రాష్ట్ర డైరెక్టర్, వై.వి.కె. షణ్ముక్ కుమార్, అడిషనల్ కమిషనర్ ఎం. శివ ప్రసాద్, క్వాలిటీ కంట్రోల్ ముఖ్య అధికారి ఎం గోపి చంద్ లతో పాటు డ్వామా పిడి సలీం భాషలతో ప్రత్యేకంగా చర్చించారు.

04




## నిస్సహాయుడిని ఆదుకున్న మానవతామూర్తి హనుమంతు



కనేకల్లు, మేజర్ న్యూస్ : ఒక కుటుంబం దీనవస్థలో ఉంది వారికి తన వంతు సాయం అందించినందుకు ఆ కుటుంబం చూపిన ప్రేమను సంతోషాన్ని తనకు ఎంతో సంతోషాన్ని మనశ్శాంతి ఇచ్చిందని ఎర్రగుంట సర్పంచ్ వన్నూరమ్మ భర్త హనుమంతు తెలిపారు. అనంతపురంలో నివాసం ఉంటున్న సరసింహ మూర్తి వాళ్ళది నిరుపేద కుటుంబం. నరసింహమూర్తి గత 16సంవత్సరాల క్రితం లారీ ఆక్సిడెంట్ లో కుడికాలు పూర్తిగా కట్ అయింది. వికలాంగుడు అయిపోయాడు. కూతురు కూడా శారీరిక వికలంగురాలు, నిరుపేద కుటుంబం బ్రతుకు తెరువు ఇబ్బంగా ఉన్న విషయం తన మిత్రుడు మాజీ ఆర్డిటి సిబ్బంది విశ్వ ప్రసాద్ ద్వారా తెలుసుకొని శనివారం వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించి కొన్ని రోజులు జీవనోపాధి కోసం బియ్యము, కందిబేడలు, మంచి నూనె 2080 రూపాయలు నగదు ఇవ్వడం జరిగింది. అన్నారు. ఆ కుటుంబ సభ్యులందరూ నాకు కృతజ్ఞతలు తెలిపినందుకు వాళ్ళ ఆనందం చూసి నాకు సంతోషంతో కంటిలో నీళ్లు వచ్చాయన్నారు. ఇంత ఆనందం ఎన్ని కోట్ల రూపాయల్లో నాకు వచ్చిన నాకు కలగదు అన్నారు.

## ఇసుక భూముల్లోనూ వ్యవసాయం లాభదాయకంగా చేయవచ్చు

- రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖ



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని నాగేపల్లి తదితర గ్రామాలోని ఇసుక మేటలను శనివారం రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖ వారి సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖ మాట్లాడుతూ వ్యవసాయ భూముల పైన ఇసుకమేటల కప్పుకున్నందు వలన వీటి పైన కూడా మనము వ్యవసాయము చేయవచ్చు అన్నారు. ఈ ఇసుక మేటలు భూములలో 140 అడుగులలో నీరు పుష్కలంగా లభిస్తుంది అన్నారు. ఈ భూములలో అల్ల నేరేడు పంట సాగు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ ఇసుక మేటల భూములలో ఏ పంటలో వేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుంది అన్నారు. నివేదికను తయారుచేసి జిల్లా కలెక్టర్ దృష్టికి అందిస్తామన్నారు. ప్రతి ఏటా తమ పొలాల్లోకి ఇసుక రేణువులు వచ్చి పంటలు దెబ్బతింటున్నాయని గతంలో లాగానే ఈ ఇసుక మేటలు తరలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డైరెక్టర్ కి ఆ గ్రామ రైతులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శివప్రసాద్, క్వాలిటీ కంట్రోలర్ గోపీచంద్, పిడి సలీం భాష, ఎంపీడీవో శ్రీనివాసులు, రైతులు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ బెట్టింగ్, మట్కాకు యువత బానిస కావద్దు : ఎస్సై నాగ మధు



కనేకల్లు, మేజర్ న్యూస్ : ఆన్లైన్ బెట్టింగు వలన యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాటికి జోలికి వెళ్లకూడదని ఎస్ఐ నాగ మధు యువతకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగ మధు మాట్లాడుతూ ఆన్లైన్ బెట్టింగులు ఆడుతున్న పిల్లల పైన తల్లిదండ్రులు కూడా గట్టిగా నిఘా పెట్టాలి అన్నారు. కనేకల్ మండలంలోని యువత ఆన్లైన్ బెట్టింగులకు క్రికెట్ బెట్టింగులకు మటకాలకు మరియు మత్తు పానీయాలపై యువత బానిస అవుతున్నదని వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై నాగమధు తెలిపారు. యువకులు ఆన్లైన్ బెట్టింగులు మత్తుపదార్థాల వాడకాలపై తల్లిదండ్రులు కూడా వారి పిల్లలపైన నిఘా ఉంచాలని అలాంటి వ్యసనాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు మీ పిల్లలకు మీరే కౌన్సిలింగ్ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. యువత ఎక్కువగా ఆన్లైన్ బెట్టింగులు ఎక్కువగా పాల్పడుతూ ఈజీగా డబ్బులు వస్తాయని ఆశతో లక్షల రూపాయలను బెట్టింగులుతో పోగొట్టుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితి ఎవరికి రాకూడదని ముందుగా జాగ్రత్త పడాలని తెలిపారు. పిల్లలపైన తల్లిదండ్రులు నిగా ఉంచాలని ఇలాంటి బెట్టింగులు ఇతర మత్తు పదార్థాలకు వ్యసనాలకు అలవాటు పడితే అలాంటి వారి పైన పోలీసులకు ఫిర్యాదు చేసిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వాటి గురించి అవగాహన కల్పిస్తామన్నారు.

## పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనించాలి

- సీఐ ఎపి మస్తాన్



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని సిఆర్‌సి భవనం నందు సాధన పట్టణ సమైక్య ఆధ్వర్యంలో శనివారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూటౌన్ సీఐ ఎపీ మస్తాన్ హాజరై ప్రవర్తన నియమావలి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ సేఫ్టీ మరియు ఇంటర్నెట్ వినియోగం పట్ల పిల్లలు ఏ కంటెంట్‌ను యాక్సెస్ చేస్తున్నారో లేదా వారు ఏ సైట్లలో ఉన్నారో గమనించాలన్నారు. ప్రతి ఒక తల్లి మరియు తండ్రి పిల్లల సంరక్షణకు ఏ విధమైన ముందు చూపు కలిగి ఉండాలి అనే విషయాలను వివరించారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి, పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి జాగ్రత్తలు తెలపాలని సూచించారు. పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల వచ్చే అనర్థాల గురించి వివరించారు. ఫోక్సో చట్టం గురించి మగ పిల్లలు అమ్మాయిలు ఏ విధమైనటువంటి జాగ్రత్తల్లో ఉండాలి అనే విషయాలను చట్టం ఏ విధంగా పిల్లలకు సహాయం చేస్తుంది అనే విషయాలను వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ సమితి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి మాట్లాడుతూ ఏప్రిల్ 30వ తేదీ అక్షయ తృతీయ రోజున అది మంచిరోజు అను ఉద్దేశ్యం తో, అనంతపురం జిల్లాలో చాలా బాల్య వివాహాలు జరిగే ఆస్కారం ఉందని అందుకోసం బాల్య వివాహాల గురించి, వాటి అనర్థాలు, చట్టం గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఈ బాల్య వివాహల నిరోధనికి అన్ని శాఖలు కలిసి పనిచేయాలన్నారు. నాగలక్ష్మి హాండ్స్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ కార్యక్రమంలో భాగంగా కోఆర్డినేటర్ మాట్లాడుతూ 18సంవత్సరాలలోపు బాల బాలికలకు ప్రతి ఇంట్లో ప్రతి పిల్లవాడికి మరియు అమ్మాయిలకు కచ్చితంగా నేర్పించాలని, ఆన్‌లైన్ మాయ మాటలు చెప్పి అమ్మాయి పైన గానీ, అబ్బాయి పైన గాని ఎటువంటి అఘాయిత్యాలు జరిగిన లేదా శారీరక హింసకు మానసిక హింసకు గురైన ఫోక్సో చట్టం ప్రకారం శిక్ష పడుతుందని తెలిపారు. పిల్లలు ఏం చేస్తున్నారన్న విషయాలపైన గమనించవలసిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులది కాబట్టి తల్లిదండ్రు మొబైల్ ఫోన్లు పిల్లలకు దూరంగా కానీ, వారితో టైం కేటాయించాలని, ఆన్లైన్ సేఫ్టీ గురించి సమీక లీడర్స్కు అవగాహన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి, హ్యాండ్స్ కోఆర్డినేటర్ నాగలక్ష్మి, టూ టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మన్నెమ్మ మరియు 45 వివో సంఘాల లీడర్లు ఆర్పీలు పాల్గొనడం జరిగింది.

## నేసే పేట రోడ్డుకు మోక్షం

**25సంవత్సరాల తర్వాత సిసి రోడ్డు**

**కూటమి ప్రభుత్వముతోనే సాధ్యం - క్లస్టర్ ఇన్చార్జ్ ఆనంద్ రాజులు**



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రం నేసే పేటకు పోవు దారి దాదాపు పాతిక సంవత్సరాల క్రితం వేసినది. ఈ రోడ్డంతా గుంతలు పడి ఈ దారి గుండా పోవాలంటే నరకముగా ఉండేదని స్థానికులు గతంలో ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్నారు. రోడ్డుకు ఇరువైపులా దిబ్బలు ఇరుకుగా ఉండేది సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కూటమి నాయకులకు ఆ కాలనీవాసులు తమ గోడు మొరపెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం రాగానే క్లస్టర్ ఇన్చార్జ్ ఆనంద్ రాజులు కన్వీనర్ లాలెప్ప చోరువుతో 24లక్షల ఎన్ఆర్జిఎస్ నీతులతో సీసీ రోడ్డు నిర్మాణము పనులు ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణం వలన రోడ్డు విశాలముగా అవుతుందని స్థానికులు ఆనందం వ్యక్తపరిచారు. ఈ పనులను శనివారం క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజులు, చాంద్బాషా, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, రాజన్న తదితరులు పరిశీలించారు.

### పిడిఎస్ రేషన్ షాపు లో ఈ కేవైసీ నమోదు చేయించాలి

**-డిప్యూటీ తహశీల్దార్ బసవ కుమార్**



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని పిడిఎస్ రేషన్ షాపు నందు డీలర్లు తమ పరిధిలో ఉండే రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ తప్పనిసరిగా ఈనెల 30వ తేదీలోపు నమోదు చేయించాలని ఉప తాసిల్దార్ బసవకుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామి వరకు సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన , ఆకు పూజ, వెండి కవచలంకరణ, మహా నివేదన, విశేష పుష్పాలంకరణ, మహా మంగళహారతి తదితర ప్రత్యేక విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు స్వామి వరకు మొక్కులు చెల్లించుకున్నారు.



## గుంతకల్లు రైల్వే స్టేషన్లో తనిఖీలు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ యొక్క ఆదేశాల మేరకు మరియు గుంతకల్లు డిఎస్పి యొక్క సూచనల మేరకు గుంతకల్లు వన్ టౌన్ సిఐ మనోహర్ వారి సిబ్బంది మరియు జిల్లా ఎఆర్ హెడ్ క్వార్టర్ నుండి బీడీ టీము గుంతకల్లు రైల్వే స్టేషన్ నందు డాగ్ స్క్వాడ్ తో మరియు బీడీ టీమ్ ఎక్విప్మెంట్తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులను మరియు అనుమానస్పద వస్తువులను తనిఖీలు నిర్వహించడం జరిగింది.

## పుస్తకాలు మోసే సమయంలో... గర్భం దాల్చడం అత్యంత బాధాకరం

ఆరోగ్య బోధకులు యు. వెంకటరమణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : బాలికలకు చిన్నతనంలో వివాహాలు చేయకుండా, వారిని చదువుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, పుస్తకాలు మోసే సమయంలో వారు గర్భం దాల్చడం అత్యంత బాధాకరమని ఆరోగ్య బోధకులు యు వెంకటరమణ తెలిపారు. శనివారం మండలంలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని షేక్షాన్నిపల్లి తండాలో జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు వైద్యాధికారి డాక్టర్ పివి అనికేత్ పర్యవేక్షణలో బాల్య వివాహాల నిర్మూలన, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య బోధకులు యు వెంకటరమణ మాట్లాడుతూ నేటి సమాజంలో మూఢనమ్మకాలు, అవగాహన రాహిత్యంతో ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తున్నారని, అలాంటి చర్యలతో వారిలో మానసిక, శారీరక సమస్యలు ఉత్పన్నమవుతాయని గుర్తు చేశారు. చిన్న వయసులోనే గర్భం దాల్చి రక్త హీనత లాంటి సమస్యలను ఎదుర్కొంటారని తెలిపారు. ముఖ్యంగా టీనేజ్ గర్భవతి రక్తహీనతకు గురికావడమే కాకుండా అధిక రక్త పీడనం, సంక్లిష్ట కాన్పుకు దారితీస్తుందని, దీంతో మాతా శిశు మరణాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. అదేవిధంగా గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై దిశా నిర్దేశం చేశారు. స్త్రీ పురుష నిష్పత్తిలో గణనీయమైన తేడా ఉందని, స్త్రీల నిష్పత్తి గణనీయంగా తగ్గడానికి ప్రధాన కారణం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మగ పిల్లవాడే వారసుడు, వంశోద్ధారకుడు అనే అపోహ, మూఢనమ్మకం బలంగా నాటుకు పోవడమే కారణమని గుర్తు చేశారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి మీరు మీ తల్లిదండ్రులను, మీ కుటుంబాన్ని, సమాజాన్ని మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు ఎం నాగరాజు, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశా కార్యకర్త లక్ష్మి, అంగన్వాడి కార్యకర్త త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# నక్కల మారి "జిత్తు"లు..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆ సీటుకు సంబంధించి వివరాలను కూడా వెల్లడించకుండా మొత్తం వ్యవహారాన్ని చక్కబెడుతున్నాడు అంటూ విమర్శిస్తున్నారు. ఒకవేళ ఇతను సెలవుపై వెళితే తాత్కాలికంగా ఇతర ఉద్యోగుల అందులో ప్రమేయం ఉన్న నేపథ్యంలో ఇతను తిరిగి విధులలోకి చేరిన వెంటనే సంబంధిత సిస్టం సంబంధించి పర్సనల్ డేటాను మార్చేసే దౌర్భాగ్యమైన పరిస్థితి విద్యుత్ శాఖలో కొనసాగుతోందని విమర్శిస్తున్నారు.

**ఎందుకు అంత ప్రేమ?**

సాధారణంగా సదరు ఉద్యోగి పై తీవ్రమైన ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సంబంధిత ఉద్యోగిని స్థానం నుంచి అప్పటికప్పుడు బదిలీ చేయడం లేదా అతనిని ఉన్నత శాఖకు సరెండర్ చేయడం ప్రభుత్వ శాఖలో ఉన్న ప్రధాన నియమం. కానీ అతని వ్యవహారంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ, సిఎండి కనీసం నోరు కూడా మెదపకుండా ఏకంగా ఎలాంటి తప్పిదాలు జరగలేదని ఎవరికి వారు నివేదికలను సమర్పించుకొని చేతులు దులుపుకుంటున్నారంటూ విద్యుత్ శాఖలో తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారికి ఇతను నోటిలో నాలుకలా ఉండడమే కాకుండా వారికి విద్యుత్ శాఖలో విధులు నిర్వహించే కిందిస్థాయి ఉద్యోగులను వారికి చేరవేస్తున్నారంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనితో వారు చర్యలు తీసుకోవడంలో వెనుకాడుతున్నారంటూ విమర్శిస్తున్నారు. అతనిపై చర్యలు తీసుకుంటే వీరి బండారం బయటపడుతుందనే భయంతోనే వారు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తున్నారని ఉద్యోగులే బహిరంగంగా విమర్శిస్తున్నారు. సదరు ఉద్యోగి వ్యవహారం తీవ్ర దుమారం రేపినా ఎవరికి వారు చేతులు దులుపుకుంటున్నారంటూ విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని లేకుంటే మరింత తీవ్రంగా విమర్శలు వస్తాయంటూ కోడై కూస్తున్నారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్త లు తీసుకోవాలి



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల పరిధిలోని బి.పప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉపాధి హామీ పథకంలో పనిచేయు చున్న కూలీలకు వడదెబ్బ వలన కలిగే ప్రమాదం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. వడదెబ్బ వలన తీవ్రమైన తలనొప్పి, కండ్లు తిరగడం,తల తిరగడం,నీరసం,వాంతులు, విరోచనాలు కావడం,అధిక దాహం వేయడం జరుగుతుందని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరి ఎండకు వెళ్ళినట్లయితే తలమీద చేతులు వేసుకోవడం, తలమీద తడి బట్టను కలిగి ఉండడం చేయాలని సూచించారు. ఎక్కువ నీరు త్రాగడం, ద్రవాహారం తీసుకోవడం,గొడుగు వాడడం వంట జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీరాములు, ఏఎన్ఎం అంజలి,ఆశా కార్యకర్త రామసుబ్బమ్మ,మాధవి,ఫీల్డ్ అసిస్టెంట్ నరసన్న,ఉపాధిహామీ సిబ్బంది,కూలీలు పాల్గొన్నారు.

# విస్తృత వాహనాల తనిఖీ



తాడిపత్రి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బొందల దిన్నే వద్ద శనివారం రూరల్ పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీ లో భాగంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సీఐ రూరల్ సిఐ శివగంగాధర్ రెడ్డి సూచించారు. అలాగే ముఖ్యంగా ఆటో డ్రైవర్లు కు ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ప్రయాణికు భద్రతను దృష్టిలో ఉంచుకొని అతివేగం, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ఇలాంటివి చేయరాదని సూచించారు.వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

## ఉగ్రవాదుల మారణకాండ బాధాకరం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జమ్మూకాశ్మీర్‌లోని పెహల్గాం సమీపంలోని బైరాన్ పట్టణంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన విచక్షణారహిత కాల్పుల్లో 28 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఈ ఘాతుకచర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చావని సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ రాంకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటన, సమయం సందర్భం గమనిస్తే ఇది యాదృశ్చికంగా జరిగిన దాడి కాదని, కాశ్మీర్ లో ఉగ్రవాదులు దాడి చేయడం సైనికులను పౌరులను బలిగొనటం దశాబ్దాలుగా కొనసాగుతా ఉందన్నారు. ఈ ఘోర విషాద సంఘటన జరుగుతున్న సమయంలో కాల్పులు జరుపుతున్న గుర్రం మీద పర్యాటకులను తిప్పేసయ్యద్ హుస్సేన్ అనే వ్యక్తి తీవ్రవాదులతో పోరాడి తన ప్రాణాలను కోల్పోవడం చూసినట్లయితే మానవత్వం అనేదానికి అతనిని ప్రతీకగా చెప్పుకోవచ్చు అన్నారు. కాశ్మీర్లో కేంద్ర ప్రభుత్వం అధీనంలో మిలిటరీ పోలీసులు ఉన్నాయన్న విషయాన్ని గమనించిన ఎవరికైనా ఈ విషాదసంఘటన కేంద్ర ప్రభుత్వా వైఫల్యమే కారణమని, దీనికి నైతిక బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. కాశ్మీర్లో సాధారణ పరిస్థితిలు నెలకొల్పాలని, రాష్ట్ర ప్రభుత్వానికి స్వయంప్రతిపత్తి కల్పించి కేంద్రంపై ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వానికి నమ్మకం కలిగించే రాజ్యాంగపరమైన సంబంధాలు పునరుద్ధరించాలన్నారు. కాశ్మీర్ సమస్యకు రాజకీయ పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు.

## రేషన్ కార్డుదారులు రెండు రోజుల్లోగా ఈకేవైసీ చేయించుకోవాలి



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణం మరియు రూరల్ మండల పరిధిలోని రేషన్ కార్డులు కలిగిన లబ్ధిదారులందరూ రెండు రోజులలోగా ఈకేవైసీ చేయించుకోవాలని తహసీల్దార్ నాగరాజు తెలిపారు. శనివారం ఆయన పట్టణంలోని పలుచౌకధాన్యపు డిపోలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈకేవైసీ చేయించుకోకపోతే రాబోవు కోటాలో ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు ఇవ్వరని తెలిపారు. కావున మీ మీ పరిధిలోని చౌకధాన్యపు డిపోల్లో తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా స్టోర్ డీలర్లు కూడా ఈకేవైసీ చేయించుకోని వారిని గుర్తించి వారికి సమాచారం ఇచ్చి స్టోర్ వద్దకు పిలిపించి ఈకేవైసీ చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ డీటీ సుదర్శనాచారులు, స్టోర్ డీలర్లు పాల్గొన్నారు.

## పట్టణంలో బాంబ్ స్క్వాడ్ బృందంతో నాకాబంది



రాయదుర్గం, మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం సాయంత్రం డాగ్ మరియు బాంబ్ స్క్వాడ్ తో నాకాబంది నిర్వహించినట్లు అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. పట్టణంలోని వినాయక సర్కిల్, బళ్లారి బస్టాండ్, పాత బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లోని షాపులు, హోటళ్లు, దుకాణాలు, బస్సులు, ఇతర వాహనాలలోను అణువణువు నాకాబంది నిర్వహించినట్లు తెలిపారు. పట్టణంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తారసపడినా, అలాంటి వారికి ఎవరైనా ఆశ్రయమిచ్చినట్లు మీకు తెలిసినా, అలాగే అనుమానాస్పద వస్తువులు అగుపడినా వెంటనే డయల్ 100 మరియు 112 నెంబర్లకు గాని లేదా స్థానిక అర్బన్ సీఐ 9440901863 నెంబర్ కు గాని సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ఘనంగా అక్కల్ కోట్ మహారాజ్ ఆరాధన



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రెండవ రోడ్డు చివర గల వలి స్వామి ఆశ్రమము నందు శనివారం నిర్వహించిన అక్కల్కోట్ మహారాజ్ 147 వ ఆరాధన మహోత్సవము ఘనంగా జరిగింది. ఉదయం మహా గణపతి పూజ, మహాలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకము, గణపతి హోమము, రుద్ర హోమము తదితర పూజా కార్యక్రమాలను ప్రముఖ వేద పండితులు సుంకేసుల సత్యనారాయణ శర్మ బృందం ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయ కమిటీ ప్రతినిధులు టి సి జయ చంద్రారెడ్డి, దేవనూరు సుందరం విజయ కుమార్, కె చంద్రశేఖర్ బాబు, పిడప కొండారెడ్డి, నాగప్రసాద్ తదితరుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ. ఆనంద్ కుమార్, వై బాలాజీ, గొల్ల పిన్ని సీతారామశాస్త్రి, పాణ్యం వసుంధర, పసుపులేటి నీలిమ, సి ఎస్ రాయుడు, యాదవల్లి సుబ్రహ్మణ్యం, ఉడిపి అనంత పద్మనాభ, హట్టి కేదార్నాథ్, మిద్దె చెన్నారెడ్డి, శివమ్మ, అనూష, కె.వి.ఎస్. చలపతి రెడ్డి తదితరులతోపాటు దాదాపు 400 మందికిపైగా పాల్గొని, స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమము పూర్తి అయిన తర్వాత భక్తులందరికీ అన్న ప్రసాద వినియోగం చేశారు. సాయంత్రం నగరంలోనున్న ప్రధాన వీధులలో అక్కల్కోట్ మహారాజ్ చిత్రపటంతో రథోత్సవము నిర్వహించారు.

## ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరించాలని... ఎమ్మార్పీఎస్ డిమాండ్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటి) సంస్థకు ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద పలు దేశాల నుంచి ఆర్డీటీ అందుతున్న సాయానికి సంబంధించి రెన్యువల్ నిలిపివేయడం సరికాదని, తక్షణమే రెన్యువల్ పునరుద్ధరించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు, జిల్లా విజిలెన్స్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొకుంట్ల రవి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద వారు విలేకరులతో మాట్లాడారు. కరువు జిల్లా అనంతను రూరల్ డెవలప్మెంట్ సంస్థ విద్య వైద్య రంగాలతో పాటు అనేక రకాలుగా ఆదుకోవడంలో ఎంతగానో కృషి చేస్తోందని గుర్తు చేశారు. కనీస వసతులకు నోచుకోని మారుమూల గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఐదు దశాబ్దాలకు పైబడి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కరువు పీడితో ప్రాంతాల్లో ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమాన్ని ప్రారంభించి వేలాదిగా బావుల తవ్వకం, లక్షలాది ఇళ్ల నిర్మాణం, కుష్ఠ వ్యాధి కేంద్ర స్థాపన వంటివి చేపట్టడం అనంత జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్లు ప్రాంతాల్లో ఆసుపత్రిల్లో రోజుకు మూడు వేల మందికి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ కింద వివిధ దేశాల నుంచి ఆర్డిటికీ అందుతున్న సాయానికి సంబంధించి రెన్యువల్ పునరుద్ధరణ నిలిపివేయడం సంస్థను బలహీన పరచడమేనని వారు వాపోయారు. దీంతో భవిష్యత్తులో ఆర్డిటి నిధుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రత్యేక చొరవతో రెన్యువల్ పునరుద్ధరణకు సహకరించాలని కోరుతున్నట్లు ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధి రాంపురం చెన్నప్ప, మాజీ ఎంపీపీ తిప్పయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన ఎమ్మార్పీయస్ నాయకులు



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల పరిధిలోని నార్పల క్రాస్ లో వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంబంధిత శాఖ అధికారులకు ఎన్నిమార్లు తెలియజేసినా స్పందించకపోవడం దురదృష్టకరమని తెలియజేశారు. వీధిలైట్లు లేకపోవడం తో దొంగతనాలు జరగడంతో పాటు పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలియజేశారు.వెంటనే పంచాయితీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ ఎమ్మార్పీయస్ ఇంఛార్జ్ రంగాపురం పుల్లప్ప,నార్పల అధ్యక్షుడు రమణ ,రాజు ,రాజగోపాల్ , సూర్యనారాయణ,ఆదెప్ప, ధన,కాటమయ్య,బయన్న తదితరులు పాల్గొన్నారు.

## విజయనగర లా కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి... ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన డిమాండ్




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : స్థానిక విద్యార్థుల పట్ల వివక్షత చూపుతున్న విజయనగర లా కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన డిమాండ్ చేశారు. విజయనగర కళాశాల తీరు వల్ల రాయలసీమ ప్రాంతానికి చెందిన విద్యార్థులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. స్థానిక విద్యార్థులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న విజయనగర కళాశాలపై తక్షణ చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వేమన హెచ్చరించారు. ఐసా కార్యదర్శి కృష్ణ, అశోక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ శుభ్రత కార్యదర్శులకు పట్టదా?





## వాడీ వేడిగా మండలం సర్వసభ్య సమావేశం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం పట్ల తమకు బాధ్యత లేదా, కనీసం రెండు వారాలకోసారి తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడం తమ బాధ్యత కాదా అని ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైస్ ఎంపీపీ 2 ఈడిగ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులను నిలదీశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెలిగొండ నరసింహులు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గత సమావేశాల్లో ప్రగతిని వేదికలను గౌరవ సభ్యులకు ఇవ్వాలని వివిధ శాఖల అధికారులకు తెలిపినా వారు దిశగా చర్యలు చేపట్టకపోవడం ఏమిటని ఎంపీటీసీ సభ్యులు డి. వన్నూర్ సాబ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల పరిశుభ్రత పట్ల పంచాయతీ కార్యదర్శులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్తులో రెండు వారాలకోసారి శుభ్రపరచాలని సూచించారు. పట్టణంలో కొన్నిచోట్ల తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, నీటి సరఫరా సమయంలో మోటార్ లు వేసినా కుళాయిల వెంబడి తాగునీరు రావడం లేదని, కేవలం గాలి మాత్రమే వస్తుందని వైస్ ఎంపీపీ 2 ఈడిగ ప్రసాద్ ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ ఐజయ్య ను నిలదీశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని ఆయన సమాధానమిచ్చారు. అనంతరం వ్యవసాయం, విద్యుత్, ఉపాధి, వైద్యం, ఐసిడిఎస్, గృహ నిర్మాణం తదితర శాఖల అధికారులు తమ ప్రగతి పనితీరును చదివి వినిపించారు.

పట్టణంలో కోతులు, గ్రామ సింహాలు, పశువుల బెడద అధికంగా ఉందని, సమస్యను పరిష్కరించాలని ఎంపీటీసీ సభ్యులు డి. వన్నూరు సాబ్ కుక్క మాస్కు వేసుకొని సమావేశంలో వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి ప్రకాష్, తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఏవో శంకర్, పంచాయితీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కార్యరూపం దాల్చనున్న సీఎం హామీ..

▸▸ మొదటి పేజీ తరువాయి

స్థానిక పరిస్తులను అధ్యాయనం చేసిన బృంద సభ్యులు తమ అనుభవాల ను ఎమ్మెల్యేకి వివరించారు. ఇసుక విస్తారణ నివారణకు గోరింటాకు, హెన్నా, పాకుడు తీగల జాతికి సంబంధించినవి పెంచాలని అభిప్రాయ పడ్డారు. బోర్ల ద్వారా చిన్న, సన్నకారు రైతుల పొలాల్లో రేగు, సపోటా లాంటి ఉద్యాన పంటలు పెంచుకోవచ్చని తెలియచేసారు. ఇసుక దిబ్బల తరలింపు ప్రక్రియ పై ప్రత్యేక అధ్యాయనం చేయాల్సి ఉందన్నారు. ఈ ఇసుకలో నుంచి సిలికాన్ తీయవచ్చని ఇదివరలో పరిశీలన జరిగిన విషయాన్ని బృందం సభ్యులకు ఎమ్మెల్యే వివరించారు. ఈ ప్రాంతానికి ఎదిచేస్తే సమస్య పరిష్కారం అవుతుందో అధ్యయనంచేసి అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వనికి సమర్పించాలని కోరారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ భాజ భజంత్రీల నడుమ అత్యంత వైభవంగా వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకా నాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మూలవిరాట్ కు విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. సతీ సమేత నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి తదుపరి స్వామి వారిని మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షణలు జరిపారు. నరసింహ స్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి తధనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి డీఎస్సీ మెటీరియల్లకు రూ.7000 అందించిన ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి ప్రైవేట్ కళాశాల కరస్పాండెంట్లు డీఎస్సీ ఎగ్జామ్స్ కు మెటీరియలను అందించాలని ఉద్దేశంతో శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు రూ.5000లు, సన్రైజర్ కరస్పాండెంట్ మారెన్న రూ.2000లు, పూలే అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే అంబేద్కర్ విజ్ఞాన్ కేంద్రానికి డీఎస్సీ పరీక్షలకు (బీఈడీ టిటిసి) చదివిన 15 మంది విద్యార్థులకు మెటీరియల్ అందించాలని మంచి ఉద్దేశంతో ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఈ మెటీరియల్ విద్యార్థులు ఉపయోగించుకొని ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించుకోవాలని కరస్పాండెంట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాసులు, మారెన్న అంబేద్కర్ ఆశయ సాధన సభ్యులు లింగన్న, తిప్పేస్వామి, ధనంజయ, చిరంజీవి, రంజిత్, బద్రి, సంతోష్ కుమార్, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మంజునాథ దేవాలయంలో మాస శివరాత్రి పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో శనివారం మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో ప్రతినెల మాస శివరాత్రి కార్యక్రమం జరుపుటకు ఆలయ కమిటీ నిర్ణయించడం జరిగింది. కావున గ్రామ ప్రజలు, భక్తులు ప్రతి ఒక్కరూ పూజా కార్యక్రమాలు పాల్గొనాలన్నారు. శనివారంమహాశివరాత్రి సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి ఉదయం నుంచి అభిషేకలు, ప్రత్యేక పూజా కార్యక్రమంలు అనంతరం స్వామివారికి మంగళహారతి నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదము అందించారు. అలాగే సాయంత్రం స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, పూజా కార్యక్రమం అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానము కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి భజన కార్యక్రమంలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ప్రతి నెల శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో మాస శివరాత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించబడునని, కావున ఆ రోజున అన్నదానం చేయదలచిన దాతలు ముందుగానే పేరు నమోదు చేసుకోవాలన్నారు, ప్రతి నెల అన్నదాన కార్యక్రమానికి ముందుకు వచ్చి భక్తులకు అన్నదానం చేసి శ్రీ మంజునాథ స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### -గ్రంథాలయ శాఖ అధికారి శిరీష

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుండి జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి శిరీష తెలిపారు.ఈ వేసవి శిబిరం లో కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు. పెద్దల నుంచి విన్న అముద్రిత కథలు చెప్పుట, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్, థియేటర్ ఆర్ట్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించబడును. కావున విద్యార్థులు ఈ వేసవి శిబిరాలకు హాజరై సృజనాత్మకతను పెంచుకొనేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించవలసింది గా కోరారు.



## ఉగ్రదాడికి పాల్పడిన వారిని ఉరితీయాలి.

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటక ప్రాంతంలో ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను గుర్తించి ఉరితీయాలని పద్మశాలి బహుత్తమ సంక్షేమ సంఘం, కుర్నీ సంఘం, తొగటశాలి సంఘం నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి ప్రాణాలు తీయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ఉగ్రదాడిలో అసువులు బాసిన 28 మంది ఆత్మలకు శాంతికలగాలని స్థానిక మార్కండేయ దేవస్థానం నుండి వినాయక సర్కిల్ వరకు శనివారం రాత్రి వారు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ముస్లింల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ:** అలాగే రాయదుర్గం పట్టణంలోని వివిధ మసీదుల ముతవల్లీలు, మతపెద్దల ఆధ్వర్యంలో ఉగ్రదాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి కలగాలని వినాయకసర్కిల్ నుండి లక్ష్మీబజార్ లోని పెట్రోల్ బంకు వరకు శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సుమారు 1500 మంది ముస్లిం లు ఉగ్రదాడిని నిరసిస్తూ నల్ల జెండాలు పట్టుకుని పాకిస్తాన్ చేసిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఉగ్రవాదం వద్దు శాంతి ముద్దు అంటూ జాతీయ జెండాలు చేతబట్టి హిందూస్తాన్ జిందాబాద్, పాకిస్తాన్ ముర్దా హై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ముతవల్లీలు మాట్లాడుతూ ఇస్లాంలో ఉగ్రవాదానికి చోటు లేదని, భారతదేశం అనేది ఐక్యతకు, సోదరభావానికి నిలయమని అన్నారు. కొందరు దుర్మార్గులు దేశ ఐక్యతను దెబ్బతీయడానికి ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఉగ్రదాడికి పాల్పడిన వారిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



## వైసిపి ఇంచార్జ్ బిఎస్ మక్బూల్‌కు ఘన సన్మానం



కదిరిటౌన్ , మేజర్ న్యూస్ : వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వల్లం రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికకు సహకరించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ కి ఘనంగా సన్మానించారు. బిఎస్ మక్బూల్ మాట్లాడుతూ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, కమిటీ ల ఏర్పాటు, ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరే కంగా కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థి విభాగాన్ని పటిష్టం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాజేంద్ర ప్రసాద్ యాదవ్ కి సూచించారు. ద్వారా మళ్ళీ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని కోరారు. తన నియామకానికి తోడ్పడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్, కదిరి సమన్వయకర్త బిఎస్ మక్బూల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సాన్ , రమేష్ యాదవ్ , షకీల్, బాబా ,షాహిద్ ఖాన్, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ సేవలు కొనసాగేలా ముఖ్యమంత్రి చొరవ చూపాలి

### రాయలసీమ జాగృతి ఫౌండేషన్ చైర్మన్ శ్రీహరి మూర్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కరువు నిలయమైన అనంతపురం జిల్లాలో పేదరిక నిర్మూలన, విద్య, వైద్య రంగాలలో ఆర్డీటీ అందిస్తున్న సేవలకు అంతరాయం కలగకుండా అనుమతుల పునరుద్దరణ కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాయలసీమ జాగృతి ఫౌండేషన్ చైర్మన్ శ్రీహరి మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురంలో కుల,మతాలకు అతీతంగా వేలాది మంది నిరుపేదలకు వారి జీవనోపాధుల కు సహకారాన్ని అందిస్తూ ఉచితంగా వైద్యం, విద్యా సదుపాయాలు కల్పిస్తూ ప్రజలకందరికీ ఆశాజ్యోతి లాగా ఆసరా అందిస్తున్న ఆర్.డి.టీ నేడు నిస్సహాయ స్థితి కి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా సుమారు 350 మంది విద్యార్థులు లబ్ది పొందే ఆర్.డి.టీ సెట్ ను ఆర్థిక కారణాలతో రద్దు చేయడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయం పై ప్రత్యేక చొరవ తీసుకుని ప్రధాన మంత్రి కార్యాలయం తో మాట్లాడి అనుమతులను పునరుద్దరణ చేసేలా కృషి చేయాలని శ్రీహరి మూర్తి కోరారు.తద్వారా ప్రజలకు అందుతున్న సేవలు నిరంతరాయంగా కొనసాగుతాయని ఆయన తెలియజేశారు.

## అనంత ఆణిముత్యాలకు రూ .25 వేలు వితరణ

### - కలెక్టర్ వినోద్ కుమార్ కు చెక్కు అందజేసిన వీఎం రవిశంకర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలో ప్రతిభ కనబరుస్తున్న పేద విద్యార్థులను ప్రోత్సహించడం కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పున: ప్రారంభించిన అనంత ఆణిముత్యాలకు ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యుత్ శాఖ ఈఈ వి.యం రవిశంకర్ రూ.25,000 చెక్కును శనివారం జిల్లా కలెక్టరేట్లో అందజేశారు.ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ప్రతిభ కనబరుస్తూ... ఆర్థిక స్తోమత లేకుండా వెనుకబడుతున్న పేద విద్యార్థులకు అనంత ఆణిముత్యాలు ద్వారా ప్రోత్సాహం అందించడం మంచి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషణ పక్వాడపై అవగాహన

### - హాజరైన సిడిపిఓ సూపర్వైజర్ శంకరమ్మ. పంచాయతీ సెక్రెటరీ వేణు



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని చందకచర్ల గ్రామంలో ఉన్న తాండా అంగన్వాడీ కేంద్రం లో సీడీపీఓ ఆదేశాల మేరకు శనివారం సూపర్ వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో పిల్లలకు పౌష్టికాహారం పోషణ పై పిల్లల తల్లులకు వెయ్యి రోజులు కేరింగ్ డేస్ గురించి ఆమె వివరించారు. గర్భధారణ అయినప్పటినుండి బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తి అయ్యే వరకుసరైన పోషణ అందించాలన్నారు.. గర్భస్థ కాలం 270రోజులు, బిడ్డ పుట్టిన తరువాత రెండు సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు పోషకు, వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తపడితే శిశువు ఆరోగ్యముగా ఉంటారన్నారు. ఈ వయసులో పిల్లలు పోషణ పై నిర్లక్ష్యం చేస్తే చాలా అనారోగ్య సమస్య లు వచ్చే అవకాశం ఉందని ఆమె వివరించారు. అనంతరం బాల్య వివాహ చట్టాల పై ఆమె మహిళలకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ శంకరమ్మ, పంచా యితీ సెక్రెటరీ వేణు,, ఏఎన్ఎం జుబేద బేగం, గర్భిణీలు, మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బో దారుణం.. ఆక్రమించి అమ్మేశారు!

- మరుగుదొడ్డి స్థలం రోడ్డు ఆక్రమణపై స్థానికుల ఆగ్రహం
- పెద్దల సహకారంతో సంయుక్తంగా మండలాధికారులకు విన్నపాలు
- కాపాడుకుంటే ప్రభుత్వ కార్యాలయం ఎదుట ఆందోళనలు తప్పదంటూ హెచ్చరిక



**సింగనమల వీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ :** అయ్యా అధికారులారా మీకు పదేపదే ఎన్ని సార్లు మొరపెట్టుకోవాలి, ఇందులో మా స్వార్థం లేదు అంతా ప్రజాప్రయోజనార్థమే ఇప్పటికైనా ఆ మరుగుదొడ్డి స్థలం, ఆ కాలనీ కి వెళ్లే రహదారి ఆక్రమణలపై సత్వరం చర్యలు తీసుకుని కాపాడండి మహాప్రభు అంటూ మరోసారి స్థానికులు మండలంలోని ముఖ్య మండలాధికారులకు మొరపెట్టుకున్న సంఘటన శనివారం వెలుగు చూసింది. ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే... ఇది బో దారుణం ఏకంగా ఆ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అమ్మేశారు అన్నది సుస్పష్టం. బుక్కరాయసముద్రం మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన మరుగుదొడ్డి సర్వే నెంబర్ 186లో ఉన్న స్థలాన్ని అధికార అండతో ఓ టిడిపి నాయకుడు తన అనుచరుడికి విక్రయించిన ప్రస్తుత ఆ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని,ఆ ఆక్రమణలో జగనన్న కాలనీకి పోయే రహదారిలో ఓ పెద్ద కూడా నిర్మిస్తున్నారని ఆ సర్వే నెంబర్ 223 గా స్పష్టంగా మండల అధికారులకు వారు వివరించారు. ఇదే విషయంపై గతంలోనూ మీ ఇద్దరి దృష్టికి ( ఎమ్మార్వో, ఎంపీడీవో )తీసుకొని వచ్చామని అయినా ఆక్రమణదారులపై చర్యలు లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఆక్రమించి అమ్మేసిన ఆ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని, లేనిపక్షంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కూడా ఆందోళన చేపడతామని అంటున్నారు. మండల అధికారులకు వినతులు విన్నవించిన వారిలో గువ్వల పెద్ద వెంకటరెడ్డి , గువ్వల శ్రీకాంత్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, జడ్పిటిసి నీలం భాస్కర్, బుల్లె రాజా, లక్ష్మి రెడ్డి, భాస్కర్ రెడ్డి,హనుమంత్ రెడ్డి , సింగనమల పూల ప్రసాద్ మరికొంతమంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులకు ఊర్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు చేపట్టి చోరీలకు అడ్డుకట్ట వేయండి

### - ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వేసవి సెలవుల నేపథ్యంలో సొంత ఊళ్ళు, ప్రాంతాలకు వెళ్ళే జిల్లా ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు. అహర్నిశలు కష్టపడి సంపాదించిన సొమ్ము, విలువైన వస్తువులు దొంగలు పాలు కాకుండా కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇళ్ళకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళ్లే ప్రజలు లేదా పెళ్లి ముహూర్తాలు, విహార యాత్రలకు వెళ్లేవారు ఇళ్ళల్లో విలువైన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డబ్బులు ఉంచి వెళ్లకూడదు అని తెలిపారు. అలాగే , సొంత ఊర్లకు వెళ్ళే వారు ప్రజలకు పోలీస్ వారు ఇచ్చే ఉచిత సేవను, స్థానిక పోలీస్ వారికి చెప్పి ఎల్‌హెచ్ ఎం ఎస్ అనే కెమెరాలను ఉపయోగించుకొని దొంగతనము జరుగకుండా చూసుకోవాలి. ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, గ్యాస్ స్టవ్ రిపేర్ పేరిట అపార్టుమెంట్ లకు వచ్చే అనుమానిత వ్యక్తులను అనుమతించ కూడదు. కాలనీలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ వుంటే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100/112 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

## గ్రంథాలయాలలో విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు



అనంతపురం మేజర్ న్యూస్ : నారాయణ శర్మ, జాయింట్ కలెక్టర్, పర్సన్ ఇన్చార్జ్ జిల్లా గ్రంథాలయ సంస్థ, ఉమ్మడి అనంతపురం జిల్లా, రమా, కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ, వారి ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయం, వివిధ శాఖ గ్రంథాలయాలలో ఉచిత వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు 28-04-2025 నుంచి 06-06-25 వరకు జరుగుతాయి. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా వేసవి శిక్షణ శిబిరముల ముఖ్య ఉద్దేశ్యము విద్యార్థులకు గ్రంథాలయాలను పరిచయం చేయడం. వారిలో గల వివిధ నైపుణ్యాలను వెలికి తీసి వాటికి పదును కలిగించడం. జ్ఞాపక శక్తిని పెంపొందించడం, పుస్తకాలు చదవడం వలన పఠనా శక్తి కథలు చెప్పడం వినడం వలన వారి జ్ఞాపకశక్తి పెంపొందించడం వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించు కొనవలెను. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వీరిని ప్రోత్సహించి ఈ కార్యక్రమంలో పాల్గొనే టట్లు చేసి ఈ కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

# నగరంలో భారీ చోరీ..

### - ఐదు ఇళ్లల్లో చోరీకి పాల్పడిన దుండగులు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున దొంగలు బీభత్సం సృష్టించారు. నగరంలోని గౌరవ గార్డెన్స్, శాంతినగర్ బోర్డ్ తదితర ప్రాంతాలలోని ఐదు ఇళ్లల్లో యథేచ్ఛగా చోరీకి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. ఏకంగా తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని యదేచ్ఛగా చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు. వేసవి సెలవులు కావడంతో ఆయా ఇల్లు సంబంధించిన వారు ఇతర ప్రాంతాలకు వెళ్లిన అంశాన్ని నిశితంగా పరిశీలించిన గుర్తు తెలియని దుండగులు వాటిని లక్ష్యంగా చేసుకున్నారు.. దీంతో శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఏకంగా ఐదు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. తాళం లను పగలగొట్టి ఇంటి లోకి ప్రవేశించి భారీ మొత్తంలో బంగారు నగదు ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. ఒక ఇంటిలో ఎనిమిది తులాల బంగారును, మరో రెండు ఇళ్లల్లో ఎలాంటి నగదు లేదు అని వారు స్పష్టం చేశారని, మరో రెండు ఇళ్లల్లో పెద్ద మొత్తంలో నగదు ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు చెబుతున్నారు. దీంతో శనివారం ఉదయం విషయం తెలుసుకున్న మూడవ పట్టణం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఇటీవల కాలంలో చోరీలకు యథేచ్ఛగా పాల్పడుతున్నారని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. వీటికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

## కొండూరులో రాగుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కొండూరు గ్రామంలో రైతుల పండించిన రాగి పంటను రైతుల వద్ద నుండి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రైతులకు గోనె సంచులు ప్రభుత్వమే ఉచితంగా అందజేయును ప్రభుత్వము కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు అందడంతో శనివారం ఉదయం కొండూరులో అగ్రి కల్చర్ అసిస్టెంట్ సుమియా భాను ఆధ్వర్యంలో రైతులు నుండి రాగులను కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. క్వింటాల్ రాగి కి 4,290 ప్రభు త్వం రైతు అందజేస్తుందని అధికారులు తెలిపారు.



# ఉగ్రదాడి టెర్రరిస్టులను ఉరి తీయాలి

**గోరంట్లలో శాంతి ర్యాలీ**

**భారీగా పాల్గొన్న అన్ని వర్గాల ప్రజలు**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పెహల్గామ్ సమీపంలో భారత పౌరులపై, టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని మెడికల్ అసోసియేషన్, ఆటో డ్రైవర్లు, బీజేపీ, టీడీపీ, జనసేన, లయన్స్ క్లబ్ తో పాటు ముస్లిం మైనార్టీలు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు, పోలీస్ స్టేషన్ ఎదుట నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు జాతీయ జెండాలు పట్టుకొని, ఉగ్రవాదం నశించాలి, ఉగ్రవాదులను ఉరి తీయాలి అంటూ, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు, అన్యం, పుణ్యం ఎరుగని టూరిస్టులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద సంస్థలను వెంటనే శిక్షించాలని ఈ విషయంలో యుద్ధానికైనా వెనకాడకుండా పోరాడాలని పిలుపునిచ్చారు. దీనికోసం యావత్ భారతీయులందరు నడుము కట్టాలని పిలుపునిస్తూ, మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, శాంతి ర్యాలీ జరిపి, చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.



# ట్యాంకును పరిశీలించి, నీళ్లిస్తామని హామీ ఇచ్చిన తహశీల్దార్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని పాలసముద్రం క్రాస్ నందు నివాసం ఉన్న పేదలు త్రాగునీటి కోసం శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. దీనిపై తహసీల్దార్ మారుతి స్పందించి త్రాగు నీటి సమస్యను పరిస్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు మండల తహసిల్దార్ మారుతి శనివారం పాలసముద్రం క్రాస్ వద్ద గల పేదల నివాసం ఉన్న కాలనీలో పర్యటించి వృధాగా ఉన్న నీటి ట్యాంకును పరిశీలించి అందుకు అవసరం అయిన మరమ్మత్తులు, పైప్ లైన్ కనెక్షన్ కోసం ప్రతి పాదనలు సిద్ధం చేసి తప్పకుండా నీళ్ల సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పేదలు, సంఘం నాయకులు తహశీల్దార్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పర్యటనలో మండల తహశీల్దార్ వెంట తలారి బాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగభూషణ ఇండ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు అంజనాదేవి, ఆంజనేయులు, వెంకటరాముడు, అచ్చమ్మ, నంజుండప్ప, నూరమ్మ, లక్ష్మీదేవి, ముత్యాలప్ప, గంగాధర్, హబీబ్, వడ్డెర సుకన్య, నాగమ్మ, శోభ, గంగమ్మ, రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కక్షలు, కార్పణ్యాలు వద్దు.. చదువు, అభివృద్ధి ముఖ్యం

**పెద్దవడగూరు మండలం అప్పేచెర్ల గ్రామంలో**

**పర్యటించి గ్రామస్తులతో సమావేశమైన తాడిపత్రి ఏఎస్పీ**

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** కక్షలు, కార్పణ్యాలు వద్దు... చదువు, అభివృద్ధిలే ముఖ్యమని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి సూచించారు. సమస్యాత్మక గ్రామమైన పెద్దవడగూరు మండలం అప్పేచెర్లలో పర్యటించి గ్రామస్తులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... గ్రామంలో అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. ఏవైనా సమస్యలున్నా వాటికి చట్ట పరిధిలో పరిష్కార మార్గాలు ఆలోచించాలన్నారు. అంతేగాని ప్రతి సమస్యకు గొడవే పరిష్కారం అనుకుంటే అందరూ జైల్లో ఉంటారని హెచ్చరించారు. జైలు శిక్ష అనుభవించి మీరు బయటకు వచ్చేసరికి మీకున్న వయసు అయిపోయి మీ పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందిఅని తెలిపారు. కాబట్టి ప్రతిదీ చట్ట పరిధిలో భూమి సమస్యలు గానీ ఇతర సమస్యలు గానీ కోర్టు పరిధిలో గాని ఎమ్మార్వో దగ్గర గాని పరిష్కరించుకోవాలన్నారు. ఇంకా ఏవైనా మీకు సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్కు వచ్చి మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుంచి ఎటువంటి గొడవలైనా సమస్యలు గాని లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు.



**రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్**

అనంతరం... గ్రామంలో ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఏదైనా మళ్లీ నేరంలో పాల్గొంటే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో బాల్యవివాహాలు జరగరాదని... 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు వివాహం చేసినట్లయితే వారి బంధువులు పూజారి ఇతర మ్యారేజ్కి సహకరించిన వారందరిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. ఆతర్వాత...ఎస్సీ కాలనీలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి వారికి సమస్యలు ఏమైనా ఉన్నాయోమనని తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పెద్దవడగూరు సి.ఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువకుడు ఆత్మహత్య

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** నగర శివారులోని శిల్పా లేపాక్షి టౌన్షిప్ లో ఇటుకలపల్లి కి చెందిన రాజేష్ అనే ఆటో డ్రైవర్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఇతను ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో తన స్నేహితుడు శిల్పా లేపాక్షి టౌన్షిప్ లో రూమ్ బాడుగకు తీసుకొని ఉంటున్నాడు. అతని రూముకు వెళ్లిన ఇతను ఒక్కసారిగా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించి



హుటా హుటిన అనంతరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఏపిఓ

**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని మాదాపురం గ్రామ పంచాయతీలో శనివారం ఏపీవో శంకర్ ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులతో ఉపాధి పనులపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రధాన మంత్రి బీమా పథకాల పాలసీ గురించి వారికి అవగాహన కల్పించారు. అలాగే పండ్ల తోటల పెంపకం గురించి తెలియజేశారు. ప్రస్తుతం ఎండ ఎక్కువగా ఉండడం వలన పని ప్రదేశంలో ఉపాధి హామీ శ్రామికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేయడమైనది. అలాగే ఉపాధి హామీ పనికి వెళ్ళిన ఉపాధి శ్రామికుల వారి బ్యాంకు ఖాతాలోకి డబ్బులు జమ అయినది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జేఈ జై రాంరెడ్డి టీఏలు , మండల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## ధర్మవరంలో లాడ్జిలను తనిఖీ చేసిన పోలీసులు

**ధర్మవరం మేజర్ న్యూస్:** భారత్ పై ఉగ్రవాద దాడి నేపథ్యంలో జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ధర్మవరం డీఎస్ పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో వన్ టౌన్, టూటౌన్ సీఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప సిబ్బందితో పట్టణంలోని లాడ్జ్ ల పై శనివారం తనిఖీ చేపట్టారు. ఈ దాడులలో లాడ్జ్ లకు వచ్చే వారి వివరాలు సక్రమంగా వారి రిజిస్టర్లలోనమోదు చేయడం లేదని టూటౌన్ సీఐ రెడ్డప్ప తనిఖీల్లో వెల్లడైందన్నారు. ఆధార్, ఫోన్ నెంబర్లు పూర్తి వివరాలు లాడ్జ్ లకు వచ్చే వారి వివరాలు తప్పని సరిగా లాడ్జ్ రిజిస్టర్లో సేకరించాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని సీఐలు తెలి పారు.అదేవిధంగా ప్రధాన కూడళ్లలో వాహనాలను తనిఖీ చేశారు.



## నేడు బీసీ గురుకులాల ఐదో తరగతికి ప్రవేశ పరీక్ష

**నసనకోట, పేరూరు పరీక్షా కేంద్రాలు..**

**హాజరుకానున్న 1134 మంది విద్యార్థులు..**

**రామగిరి మేజర్ న్యూస్:** మండలం లో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల ఐదవ తరగతికి ప్రవేశ పరీక్ష నేడు నిర్వహించబడుతుందని నసనకోట చీఫ్ సూపరింటెంట్ అమీనా బేగం ,పేరూరు చీఫ్ సూపరింటెంట్ రామకృష్ణ తెలియజేశారు. మండలంలో నసనకోట, పేరూరు పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా నియమించారని తెలిపారు. నసనకోట పరీక్ష కేంద్రంలో 586 మంది విద్యార్థులు, పేరూరు పరీక్షా కేంద్రంలో 548 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్టు వారు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం పది గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతుందని వారు తెలియజేశారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లతో పరీక్ష కేంద్రానికి గంట ముందుగానే చేరుకోవాలని వారు సూచించారు. అలాగే పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు తాగునీటి సౌకర్యాన్ని, హెల్త్ సిబ్బందిని ఏర్పాటు చేశామని చీఫ్ సూపరింటెంట్ తెలిపారు. నసనకోట పరీక్ష కేంద్రానికి డిపార్టమెంటల్ ఆఫీసర్ గా ప్రశాంతి, పేరూరు పరీక్ష కేంద్రానికి డిపార్టమెంటల్ ఆఫీసర్ గా బి. ప్రమీలను నియమించినట్లు వారు తెలిపారు.

## ఉగ్రవాద దాడిని ఖండించిన జనసేన నాయకులు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26మంది పర్యాటకులను అతి కిరాతకంగా చంపారు. ఆ దాడిని ఖండిస్తూ కన్నీటి నివాళి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రవాదులను భారత్ నుండి తరిమి తరిమి కొట్టాలని ఎక్కడ దాక్కున్న వదిలిపెట్టకుండా పిచ్చి కుక్కలను కాల్చినట్లు కాల్చి పారేయాలని భారత సైన్యాన్ని కి విన్నవించుకుంటున్నాము. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలకు మండల కేంద్రంలో జనసేన కన్నీటి నివాళి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జబివుల్లా షేక్, మండల ఉపాధ్యక్షులు కొల్లప్ప, మహబూబ్ బాషా, మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, కాశిం, మండల కార్యదర్శులు రవి, తరుణ్ గుడిపల్లి, వెంకటేష్, లోకేష్, చేలూరు గంగాధర్, హరీష్, రంగేపల్లి నరసింహ, నేటి గంటి, మండల నాయకులు మహేష్, వీర మహిళలు శిరీష, చేలూరు సుమిత్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## సోమందేపల్లిలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పోలీసులు స్పెషల్ డ్రయివ్ నిర్వహిం చారు. యస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో వైయస్ ఆర్ సర్కిల్, నల్లగొండ్రాయనిపల్లి సర్కిల్ లలో వాహనాల తనిఖీ నిర్వహించారు. పలు కార్లను, వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎక్కడి నుండి వస్తున్నారు, ఎటు వెళ్తున్నారని యస్ఐ రమేష్ బాబు పలువురు వాహనదారులను ప్రశ్నించి, సరైన రికార్డులు ఉన్న వాహనాలను పంపేశారు.



# పదిలో సత్తా చాటిన పేదింటి దళిత బిడ్డకు ఘన సన్మానం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటిన పేదింటి దళిత బిడ్డకు శనివారం బీజేపీ నాయకులు జయరాం ఘన సన్మానించారు. నంబులపూలకుంట మండలం ఎదురుదొన గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన టువంటి దళిత తేజం పదవ తరగతి ఫలితాలలో 587 మార్కులు సాధించిన విద్యార్థి వరుణ్ ఆదిత్య కుమార్ ను భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు జిల్లా కన్వీనర్ జయరాములు వారి నివాసానికి వెళ్లి గ్రామ ప్రజలతో కలిసి ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. భవిష్యత్తులో కూడా మున్ముందు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి పుట్టిన ఊరుకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డెప్ప,ఓబులేసు, శ్రీనివాసులు, ఆదినారాయణ, హరి, రామాంజి, కిష్టప్ప, నారాయణ, లక్ష్మన్న,తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా భవాని రవికుమార్ జన్మదిన వేడుకలు

## - వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర చిరంజీవి యువత ఆధ్వర్యం లో చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీ భవాని రవి కుమార్ జన్మదినం సందర్భంగా శు క్రవారం చిరంజీవి యువత జిల్లా కార్యక్ర మాల నిర్వహణ కమిటీ సభ్యులు నాగరాజు, జనసేన పట్టణ అధ్యక్షుడు యశ్వంత్ ఆధ్వర్యంలో పట్టణంలో మొక్కలను నాటారు. అనంతరం మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామంలో ఉన్న వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేసి, జన్మదిన వేడుకలు ఘనంగా వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు చిరు (నాగరాజు), మడకశిర జనసేన పట్టణ అధ్యక్షులు యశ్వంత్, మడకశిర జనసేన పట్టణ ఉపాధ్యక్షుడు, పవన్ కళ్యాణ్ హరీష్ కుమార్ నాయక్ కాచికుంట సురేష్ వైబిహళ్లి దొడయ్య, రాధాకృష్ణ బాలాజీ, వేణు కళ్యాణ్, గుడిబండ జనసైనికులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని. క్షయ వ్యాధి , వారితోపాటు సన్నిహితంగా ఉన్న వారికి పరీక్షలను శనివారం కొత్తచెరువు సామాజిక ఆరోగ్య కేంద్రం లో పరీక్షలు నిర్వహించారు., క్షయ వ్యాధి, వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి డిప్యూటీ డిఎం %డి% హెచ్ ఓ సునీల్ కుమార్, ఆధ్వర్యంలో డాక్టర్లు అశ్వత్ కుమార్ సునీల్ , ప్రణయ్ ,డాక్టర్ హారిక టీబి డిటిసి సూపర్వైజర్ అబిద్ భాష, క్షయ నిర్దారణ పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు. 2 వారములకు మించి దగ్గు, బరువు తగ్గడము,రాత్రిళ్ళు జ్వరము రావడము మొదలగు లక్షణములు కలిగినవారు వెంటనే పరీక్షలు చేయించుకొనవలెనని తెలియపరచి నిర్ధారణ అయిన వారితో సన్నిహితంగా ఉన్న వారికి పరీక్షలు ఎక్స్రే నిర్వహించి నిర్ధారణ అయిన వారికి టి పి టి బి మందులు ఇచ్చి క్షయ వ్యాధి వ్యాప్తి కాకుండా ముందు జాగ్రత్తలు పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమముల వైద్య సిబ్బంది సూపర్వైజర్ శాంతి ఏఎన్ఎం సంధ్య ఆశాలు, సుమలత ,కళావతి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెనిద్ర ..గ్రామ సందర్శనల ద్వారా ప్రజలకు అవగాహన



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపకల్పన చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా పల్లెనిద్ర గ్రామ సందర్శన , శక్తి టీం బృందాలు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టు వేసేందుకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలు, మహిళలు బాలికలు, మరియు యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

శ్రీ సత్య సాయి జిల్లాలోని పుట్టపర్తి ,కదిరి, హిందూపురం, ధర్మవరం,పెనుగొండ సబ్ డివిజన్ పరిధిలోని డీఎస్పీలు, సిఐలు ఎస్ఐలు తమ సిబ్బందితో కలిసి గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ, శక్తి యాప్ ,గురించి, మహిళలు మరియు బాలబాలికల పై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిలో చైతన్యం తీసుకొచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా. చెడునడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న రౌడీషీటర్స్ ట్రబుల్ మాంగర్స్ కు పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ మంచి నడవడికతో నడుచుకోవాలని తెలియపరుస్తున్నారు.

# బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు వద్దు

## - ఎల్ఐసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి - మే 20న సమ్మె జయప్రదం చేయాలి

## - ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పి.సతీష్

కదిరి, మేజర్ న్యూస్ : బీమా రంగంలో విదేశీ పెట్టుబడు లకు వ్యతిరేకంగా మే 20న జరగనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు పి.సతీష్ పిలుపు ఇచ్చారు. శనివారం ఎల్ఐసి ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండు చేశారు. ఆ సంఘం కడప డివిజన్ ఉపా ధ్యక్షులు సూరిబాబు అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం పట్టణం లోని ఎల్ఐసి కార్యాలయం వద్ద నిర్వహిం. ఆయన మాట్లాడుతూ ఐ ఆర్ డి ఏ సంస్థ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ లకు అనుకూలంగా పనిచేస్తూ, ఎల్ఐసి ని బలహీన పరచే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. ఉద్యోగుల అందరికీ పెన్షన్, పెన్షన్ అప్డేషన్, స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్ తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కొన్నిఅలవెన్సుల విషయంలో తమ పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నా రని ఆయన తప్పు పట్టారు. ఎల్ ఐ సి లో నూతన రిక్రూట్ మెంట్ తక్షణం చేపట్టాలన్నారు. సాధారణ బీమా సంస్థల్ని విలీనం చేయాలని, బీమా ప్రీమియం పై జీ ఎస్ టీ తక్షణమే తొలగించాలని, ఈ విషయంలో జాప్యాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. కార్మిక చట్టాల నిర్వీర్యం ఆపాలని, 80శాతం పైన సభ్యత్వమున్న అఖిల భారత బీమా



ఉద్యోగుల సంఘానికి తక్షణం గుర్తింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై మే 20 జరపనున్న సమ్మె ను బ్యాంకు సిబ్బంది, ఇతర కార్మిక వర్గంతో కలిపి జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. సమావేశం లో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.రఘునాథ రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి యస్. శ్రీనివాసులు, నాయకులు అక్బర్ భాష, నాగరాజు, మధుసూదన రెడ్డి, గాయత్రి, అనంత పురం, హిందూపురం, కదిరి, ధర్మవరం, గుంతకల్, తాడిపత్రి, రాయదుర్గం ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం



కదిరి, మేజర్ న్యూస్ : ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఐదు మంది విద్యార్థిని విద్యార్థులకు శనివారం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వ్యవస్థాపక అధ్యక్షులు మూడే రవి నాయక్ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానంతో పాటు ఒక్కో విద్యార్థికి 2000 చొప్పున ఆర్థిక సాయం సైతం అందించడం జరిగింది. రానున్న రోజుల్లో విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. రాబోయే రోజుల్లో ఏమైనా ఆర్థిక పరంగా సమస్యలు ఉంటే ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు నర్సీ నాయక్, భాస్కర్ నాయక్, రమేష్ నాయక్, బాలాజీ నాయక్, వేమన్న నాయక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్డీటీ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా : ప్రభుత్వ విప్ కాలవ



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆర్డీటీకి విదేశీ విరాళాలు కొనసాగించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని ఆ సంస్థ ప్రతినిధులకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. అనంతపురంలోని కాలవ స్వగృహంలో శనివారం సంస్థ ప్రతినిధులు శ్రీనివాసులు, రాజశేఖర్ రెడ్డిలు కలిసి సమస్యను విన్నవించారు. విదేశీ విరాళాల రిజిస్ట్రేషన్ లైసెన్సు రెన్యూవల్ ఆపివేయడంతో సంస్థకు విదేశీ విరాళాలు ఆగిపోయాయని తెలిపారు. దాంతో రాయలసీమతో పాటు ఇతరత్రా వెనుకపడ్డ ప్రాంతాల్లో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్య, వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోనున్నాయని ఆందోళన వ్యక్తపరిచారు. పేదల కోసం పనిచేస్తున్న సంస్థ నిర్వాహణకు న్యాయం చేయాలని కోరారు. ఈ అంశంపై మంత్రి నారా లోకేష్ బాబు ఇదివరకే కేంద్రం తో చర్చలు జరుపుతున్నారని కాలవ వివరించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# ఫ్యాక్షన్‌కి దూరంగా ఉండండి..


పెద్దవడుగూరు. మేజర్ న్యూస్: మండలంలో అప్పే చెర్ల లో ఫ్యాక్షన్ వద్దు.. చదువే ముద్దు కార్యక్రమా నికి తాడిపత్రి ఏ ఎస్ పి రోహితకుమార్ చౌదరి హాజరయ్యారు.. ఫ్యాక్షన్ వాళ్ళ కలిగే నష్టాలను తెలియజేసారు.. పిల్లలను ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులను చేయాలని ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు ఉండాలని ఆయన సూచించారు. రాబోయే పంచాయతీ ఎలక్షన్లలో ఎవరు గొడవలకు పాల్పడకుండా



ప్రశాంత ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. అనంతరం ఆయన రౌడీషీటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎలాంటి వాటికి పాల్పడకుండా ఉండాలని వార్నింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐ రామసుబ్బయ్య ఎస్సై ఆంజనేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు అంజన్ రెడ్డి పై లోలూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గత కొద్దిరోజుల క్రితం దాడి చేసి గాయపరిచారు.టిడిపి దాడిలో గాయపడిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు అంజన్ రెడ్డిని వైఎస్ఆర్ సీపీ ఎస్.ఆర్.ఐ వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి పరామర్శించారు. గ్రామానికి వెళ్లి టిడిపి దాడిలో గాయపడిన అంజన్ రెడ్డిని పరామర్శించారు. ఆరోగ్య విషయంపై అడిగి తెలుసుకున్నారు. దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని వారికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.అనంతరం శింగనమల మండలం చిన్నజలాలపురం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు సి. ఆదిరెడ్డి కుమారుడు సి. హరనాథ్ రెడ్డి(28) ఉద్యోగం రాలేదని మనస్థాపంతో గత కొద్దిరోజుల క్రితం తోటలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.విషయం తెలుసుకొన్న ఆలూరు



సాంబశివారెడ్డి,బొమ్మన శ్రీరామిరెడ్డి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మురార్జీ, వైఎస్ఆర్ సీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి,వేణు గోపాల్ రెడ్డి, గురుమూర్తి రెడ్డి, భాస్కర్ రెడ్డి,లగిశెట్టి రాజు,కురుబ రాజు,ఈడిగ నరసప్ప,వీరారెడ్డి,అచ్యుత్ రెడ్డి,అంజన్ రెడ్డి,ఓబిరెడ్డి, రంగారెడ్డి, రామకృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటన

**– క్రీడా వికాస కేంద్రం, నూతన బస్సు సర్వీసులను ప్రారంభం – శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

**మడకశిర మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని క్రీడా వికాస కేంద్రం అదేవిధంగా రెండు నూతన బస్సు సర్వీసులను శనివారం రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. తొలుతగా స్థానిక నాయకులు ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద క్రీడా వికాస కేంద్రం (ఇండోర్ స్టేడియం) ను ప్రారంభించి, కొద్దిసేపు ఉత్సాహంగా వారు షటిల్ కాక్, క్యారం బోర్డు ఆటలను ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,2014 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హాయంలో ఇండోర్ స్టేడియం శంకు శంకుస్థాపన చేసి 80% పూర్తి చేస్తే 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల లో ఒక ఇటుక రాయి కూడా పేర్చకుండా కాలయాపన చేశారన్నారు. అనంతరం 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అసంపూర్తిగా ఉన్న ఇండోర్ స్టేడియం ను పూర్తి చేసి, ఈరోజు ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు.




అనంతరం మడకశిర ఆర్టీసీ డిపో అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు.మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మడకశిరకు నూతనంగా మంజూరు చేసిన మడకశిర నుండి రాయచోటి , మడకశిర నుంచి అనంతపురం కు రెండు బస్సులను వారు ప్రారంభించారు.. ప్రతి గ్రామానికి రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారని, ఆర్టీసీ డిపో రూపురేఖలను త్వరలోనే మారుస్తామన్నారు. ఆర్టీసీ డిపోకు అధిక ఆదాయ వనరులు సమకూర్చే విధంగా ప్రయత్నిస్తామన్నారు. మడకశిర లో రవాణా మరియు క్రీడా శాఖ పరంగా అన్ని విధాల సహకరించి అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు,జడ్పిటిసి సభ్యులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఎస్ఈ సురేంద్ర అవినీతి సుడులు..

**– లెక్కకు మించి అవినీతి ఆరోపణలు – 175 షిఫ్ట్ ఆపరేటర్ల పోస్టుల భర్తీపై నేటికీ గప్ చిప్ – యథేచ్ఛగా పదవీ విరమణకు సిద్ధం...**



**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం విద్యుత్ శాఖ ఎస్ ఈ గా సురేంద్ర పని చేసిన సమయంలో జరిగిన అవినీతి సుడులు విప్పే నాథుడే కరవయ్యాడు. ఆయన ఇక్కడ అధికారిగా కొనసాగిన సమయంలో చేసిన అవినీతి గురించి లెక్కకు మించి ఆరోపణలే కాదు ఆధారాలు కూడా ఉన్నాయి. అందులో ఒక ప్రబల ఉదాహరణే 175 షిఫ్ట్ ఆపరేటర్ల పోస్టుల భర్తీ. ఆ విషయాన్ని ఒకసారి పరిశీలిస్తే.. సహజంగా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలం టే ఓ పద్ధతి ప్రకారం ఎన్నో నియమ నిబంధనలను పాటిం చాలి. పత్రికా ప్రకటన విడుదల చేయాలి.. పారదర్శకంగా ఇంట ర్వ్యూలు నిర్వహించాలి. అర్హతే ప్రామాణికంగా నియామకాలు జరపాలి. మరి ఇలాంటివన్నీ విద్యుత్ శాఖలో సురేంద్ర హయాంలో జరిగిన షిఫ్ట్ ఆపరేటర్ల నియామకల్లో జరిగాయా..? అంటే.. ఆ కార్యాలయం వర్గాల నుండి లేదనే సమాధానమే వినిపిస్తోంది. ఎలాంటి నిబంధనలు పాటించకుం డానే తమ అనుయాయులకు పోస్టులు కట్టబెట్టిన వైనం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

**సురేంద్ర ఇష్టానుసారంగా నియామకాలు..**

షాక్ కొట్టే విద్యుత్ ను సరఫరా చేసే ఆ శాఖకు ఇప్పుడు అవినీతి షాక్ తగిలింది. లోప భూయి ష్టంగా.. ఎలాంటి పారదర్శకత పాటించకుండా జరిపిన షిఫ్ట్ ఆపరేటర్ పోస్టుల నియామకాలే వారి మెడకు చుట్టుకోబోతున్నాయి. పత్రిక ప్రకటనలు ఇవ్వకుండానే.. 175 షిఫ్ట్ ఆపరేటర్ల పోస్టులను లక్షలాది రూపాయలకు అమ్ముకున్నారన్న ఆరో పణలకు విద్యు త్ శాఖ అధికారుల వద్ద సమాధా నాలు కరవయ్యాయి. ఏ జీవో ప్రకారం.. ఇంటర్వ్యూ లు నిర్వహించారో తెలియదు. ఫలానా అర్హత ప్రామాణికంగా భర్తీ చేస్తున్నామని పత్రిక ప్రకటన





ఇచ్చారో తెలియదు. తమకు నచ్చిన వారితో అమ్యా మ్యాలు అందుకుని 15 రోజుల నామ మాత్రపు ట్రైనింగ్ అనంతరం వివిధ డివిజన్లో షిఫ్ట్ ఆపరేట ర్లుగా నియమిం చడం ఇప్పుడు విద్యుత్ శాఖకు షాక్ కొట్టేలా చేస్తోంది. లక్షలాది రూపాయలకు పోస్టులను అమ్ముకున్న ఆ అధికారుల వివరాలను మరిన్ని ఆధారాలతో మీ ముందుకు తెస్తోంది **మేజర్ న్యూస్.**



## ఆంధ్రాలోనే అగ్రస్థానం.. వెల్డన్ ఆచార్య సుదర్శన్!!

**– ఉపకులపతి కృషితో అభివృద్ధి పథాన జేఎన్టీయూఏ**

**– ది ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్‌లో ఆంధ్రాలోనే టాప్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రచురించే ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ లో జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యా లయం ఆంధ్రాలోనే అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు అందరి సమన్వయంతో చేసిన విశేష కృషికి ఫలితం లభించింది. ఈ సందర్భంగా పలువురు ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావుకు వెల్డన్ ఆచార్య సుదర్శన్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. 2025 వ విద్యా సంవత్సరానికి గాను అద్భుతమైన ప్రతిభను కనబరచి 251-300 బ్యాండ్ లో నిలిచింది. ది ఆసియ యూనివర్సిటీ ర్యాంకింగ్ 18 పనితీరు సూచికలను పరిగణలోకి తీసుకొని ర్యాంకులను నిర్ణయిస్తుందని ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు తెలిపారు. . ఈ సంవత్సరం ప్రచురించిన ర్యాంకులలో 251 - 300 బ్యాండ్ లో నిలిచి ఆంధ్ర ప్రదేశ్ నుంచి అగ్రస్థానం దక్కించుకుం ది. యూనివర్సిటీ పనితీరు పట్టికలు, బోధన, పరిశోధన, జ్ఞాన బదిలీ, అంతర్జాతీయ దృక్పథం అంశాలపై క్షేత్రస్థాయిలో నిపుణుల ద్వారా అభిప్రాయాలు సేకరిస్తుంది. ఆ తర్వాత క్షేత్రస్థాయిలో తనిఖీల ద్వారా ర్యాంకులను నిర్ణయిస్తుంది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ ఇందులో భాగంగా ముందు ముందు యూనివర్సిటీని మరింత బలోపేతం చేస్తూ అగ్రగామిగా నిలపాలని అధ్యాపకులకు మరియు సిబ్బందికి సూచనలు చేస్తూ, ఈ కీర్తి సాధించినందుకు యూనివర్సిటీ అధ్యాపక బృందానికి ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య అభినందనలు తెలిపారు.

## పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఎస్పీ తనిఖీలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఎస్పీ రత్న తనిఖీలు నిర్వహించారు. శనివారం సాయంత్రం ఆమె డీఎస్పీలు విజయ్ కుమార్, శ్రీనివాసులుతో కలిసి ఆశ్రమంలోని ప్రముఖ ప్రదేశాలను పరిశీలించారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రదాడి తర్వాత పాకిస్తానీయులు భారతదేశంలో ఉండకూడదని ఆదేశాలు జారీ అయ్యాయి. పుట్టపర్తి ప్రశాంతి నిలయానికి విదేశీయులు అత్యధికంగా వస్తూ ఉంటారని కాబట్టే పాకిస్తానీయులు ఇక్కడ ఉండవచ్చు అని సందేహంతో తనిఖీలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఆశ్రమంలో ఉన్న శాంతిభవన్, గణేష్ గేట్, షాపింగ్ మాల్, సాయి కుల్వంత్ మందిరం తో పాటు బస్టాండు, రైల్వే స్టేషన్, లాడ్జీలు కూడా తనిఖీలు చేశామన్నారు. ఎవరైనా పాకిస్థానీయులు జిల్లాలో ఉంటే తమ దేశానికి తిరిగి వెళ్ళిపోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. భారతదేశ పౌరుల రక్షణార్థం ఈ తనిఖీలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్బీ ఎస్ఐ ప్రదీప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జిలను కలిసిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్పీలు

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాకు శనివారం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జిలు జి.రామకృష్ణ ప్రసాద్ ని ఎ.హరిహరనాధ శర్మ ని స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా జడ్జి భీమారావు, ఉమ్మడి





అనంతపురం జిల్లా ఎస్పీలు వి.రత్న, పి.జగదీష్, మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

# ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలి

**-మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీ**




**కదిరి, మేజర్ న్యూస్ :** ఇటీవల జమ్మూ కాశ్మీర్లో జరిగిన పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి, 29 మంది స్థానాలు ఫలితాలని భారత ప్రభుత్వం శాంతిని పక్కనపెట్టి ఉగ్రవాదాన్ని. తుది ముట్టడించాలని అంబేద్కర్ సేవాసమితి అధ్యక్షు డు వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ పట్టణంలో కొవ్వొత్తులతో గాలి నిర్వహించారు. అలాగే ముద్దుల కుటుంబాలకు మనోధైర్యం భగవంతుడు కల్పించాలని, ఆ కుటుంబాలకు దేశ ప్రజలు నీ వెంటే ఉన్నారని ప్రభుత్వాలు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. పహల్గామ్ ప్రాంతంలో అభం శుభం తెలియని అమాయకులపై మతం ముసుగులో ఉగ్రవాదులు కాల్పులు జరపడం అత్యంత హేమమైన చర్య, శాంతి , సహనం , అహింసా అంటూ చేతులు కట్టుకొని ఉండిపోయే రోజులు పోయాయి.ఎవరైతే ఇటువంటి దారుణమైన ఘటనకు బాధ్యులైన పాకిస్థానీ ఉగ్రవాదులను , అందుకు సహరిస్తున్న ముష్కరులను తుదముట్టించాలి. మతం ముసుగులో ఇంతటి ఘాతుకానికి పాల్పడిన ముష్కరులును అందుకు అనుగుణంగా ప్రేరేపిస్తున్న పాకిస్తాన్ ఉగ్రవాదులకు వారి పద్ధతిలోనే సమాధానం చెప్పాలి.అందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొనే ప్రతి నిర్ణయానికి బహుజన ప్రజాప్రతి రక్షణ సేవ సమితి అంబేద్కర్ సేవాసమితి పూర్తి మద్దతు అందిస్తుంది.హరిప్రసాద్, ముని కుమార్, దిల్షాద్, శ్రావణి, జయమ్మ, నాగమణి అమ్మ, గిరిజ, నసీమా, అసిఫా, అశ్వని, తస్లీమ్, నారాయణప్ప, రెడ్డప్ప, భాను, అశ్వని, సుహానా, నాగేశ్వరి, చిన్న, బాబ్జాన్, కలందర్, బాలరాజు, రాజశేఖర్, మల్లీ, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు , బహుజన మహిళలు కార్యకర్తలు పాల్గొని ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించారు.

## పేద విద్యార్థులకు దూరమైన ఆర్డిటి ఉన్నత విద్య సౌకర్యం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రతి ఏటా ఆర్డిటి సంస్థ ఆర్థిక సహకారంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వందలాది పేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులు పొందుతున్న ఉన్నత విద్యాభ్యాసం అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విధానం, సాంకేతిక కారణాల వలన ఈ సంవత్సరం నుండి కోల్పోయే పరిస్థితి నెలకొంది, నిరుపేద, ఎస్సీ, ఎస్టీ , విద్యార్థు లు ఉన్నత చదువుల ద్వారా సమాజంలో ఉన్నత స్థాయి చేరుకోవడానికి, ఆయా వర్గాలలో విద్యాభివృద్ధి కోసం ప్రతిభ కలిగిన వారిని గుర్తించి ఆర్థిక ప్రోత్సాహం అందించడానికి ఆర్ డి టి సంస్థ ప్రతి ఏటా పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదల అనంతరం ప్రత్యేక ఆర్ డి టి సెట్ నిర్వహించి అందులో తమ ప్రతిభ చాటి ఎంపికైన 300 మంది విద్యార్థులకు సొంత నిధులు వెచ్చించి కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పించడం జరుగుతోంది. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు ఇంటర్, డిగ్రీ స్థాయి వరకు అవసరమైన ఫీజులు, వసతి సౌకర్యాలు అవసరమైన నిధులు అందించడం జరుగుతుంది. తద్వారా తమ పిల్లలు ఉన్నత చదువులు చదవాలన్న ఆశ ఉన్న ఆర్థిక స్తోమత లేక నిరుత్సాహపడి విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాల సాధనలో ఆర్డిటి సంస్థ చేయూతనివ్వడం జరుగుతోంది. ప్రతి ఏటా నిర్వహించే ఆర్డిటి సెట్ పరీక్షలకు వేలాది మంది హాజరు కావడం జరుగుతుంది, గత 20 సంవత్సరాలుగా ఆర్డిటి ప్రతిఏటా 300 మంది విద్యార్థులను ఎంపిక చేస్తూ వారికి కార్పొరేట్ స్థాయిలో ఉన్నత విద్యను అవకాశం కల్పించడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం కారణంగా ఆర్డిటి సంస్థ ఏ ఏడాది నిర్వహించాల్సిన ఆర్ డి టి సెట్ పరీక్షలను రద్దు చేయడం జరిగింది. తద్వారా భవిష్యత్తులో వేలాది మంది పేద, ఎస్సీ, ఎస్టి విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసాన్ని కోల్పోయే పరిస్థితి నెలకొంది.

## ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షర్మిలను వెంటనే అరెస్ట్ చేయాలి

**- వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సీనియర్ జర్నలిస్ట్ చక్రపాణి ఫిర్యాదు**



**హిందూపురం మేజర్ న్యూస్:-** భారత ప్రధాని నరేంద్ర మోడీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ను వెంటనే అరెస్టు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ చక్రపాణి శనివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సిఐ రాజగోపాల్ నాయుడు కి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రక్షణ కోసం అహర్నిశలు పాటుపడుతున్న మహోన్నతమైన వ్యక్తి అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసి దేశ ద్రోహిగా మిగిలిపోయారని ఎద్దేవ చేశారు. అదేవిధంగా దేశంలో అనేకచోట్ల మైనార్టీలు అయిన ముస్లింలు క్రైస్తవులు పై మోదీ ప్రభుత్వం అణిచివేతకు ప్రయత్ని స్తుందని, మోదీ ఇంటర్నల్ టెర్రరిస్ట్ అని షర్మిల చేసిన వ్యాఖ్యలు దేశంలో మతవిద్వేషా లను రెచ్చగొట్టే విధంగా ఉందని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారు వెంటనే ఆమె అరెస్ట్ చేయాలని కోరారు.

## ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యా సంస్థలపైన చర్యలు తీసుకోవాలి

**- పి డి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్**

**హిందూపురం మేజర్ న్యూస్:-** ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని, నారాయణ, శ్రీ చైతన్య, భాష్యం పాఠశాలలో ప్రభుత్వం నిబంధనలు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు యూనిఫామ్ ఇతర సామాగ్రి అమ్ముతున్న గదిని సీజ్ చేయాలని శనివారం స్థానిక పట్టణంలో ని ఎమ్మార్వో కార్యాలయంలో ఎంఈఓ గంగప్ప కి పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ నారాయణ, శ్రీ చైతన్య, భాష్యం పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ ఇక్కడే పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ నోటుబుక్కులు టైలు షూస్, ఇతర సమగ్రి కొనాలని నిబంధన పెట్టి అదనంగా ఈ రూపంలో కూడా ఫీజు వసూలు చేస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పాటించాల్సిన నియమ నిబంధనలను కూడా ఏ మాత్రం పాటించకుండా విచ్చలవిడిగా విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థులు కట్టిన ఫీజులకు కూడా సరైన సౌకర్యాలు కల్పించకుండా




పాఠశాలల నిర్వహణ చేస్తున్నారన్నారు ఈ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు ఫుల్ సౌకర్యాలు నిల్ మాదిరిగా తయారైనరని అన్నారులి ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఆ పాఠశాలను పరిశీలన చేసి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలలను సీజ్ చేయాలని పిడిఎస్యు విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహించి జిల్లా విద్య అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు హర్ష కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి భగత్, పట్టణ నాయకులు లిఖిత్ ,విక్రమ్, రోహిత్ ,పవన్ కుమార్ పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం



**ధర్మవరం మేజర్ న్యూస్:** జమ్మూకశ్మీర్ పహల్గాంలో పర్యాట కులపై ఉగ్రవాదుల దాడి అమాను షమని కార్యాలయ సిబ్బంది, డాక్యు మెంట్ సబ్ రైటర్స్ పేర్కొన్నారు.ఈ మేరకు శనివారం సబజిస్ట్రర్ ఉగ్ర వాదుల దాడిని ఖండిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఉగ్రవాదుల్ని తుడిచిపెట్టేందుకు దేశప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నారు. మన వారిపై జరిగిన ఈ దాడి దేశభద్రతను లెక్కచేయకపోవడం కాదు,మన సహనాన్ని పరీక్షించడమే కానీ మన పోరాట స్ఫూర్తికి సమాధానం ఇస్తోంది.దేశభద్రత కోసం ప్రాణాలు అర్పించిన వారిని సర్మిం చుకోవాలన్నారు.ఇలాంటి దాడులు జరగకుండా ఉండేందుకు ప్రతి పౌరుడు సంయమనం పాటిస్తూ దేశభక్తిని చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ చాంద్ బాషా, అల్లం రామాంజి, మల్లికార్జున, బాలాజీ, గోపి, వహీద్, జువెద్, భాస్కర్, కీర్తి, నాగార్జున, పామిశెట్టి మల్లికార్జున, అనిల్, ధను, రామంజి పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా కేబీ నాగార్జునరెడ్డి



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ధర్మవరం డిపోలో కండక్టర్ గా పనిచేస్తున్న కేబీ నాగార్జునరెడ్డిని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. స్థానిక ఎన్జీఓహోంలో శు క్రవారం ఆయూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దామోదరరావు, కార్యదర్శి నరసయ్య సమక్షంలో నాగార్జున రెడ్డి ని రాష్ట్ర కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈయన సుదీర్ఘకాలం యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ మరోవైపు కార్మికుల సమస్యల పరిష్కారంలో తమ వంతులు చేస్తూ వారికి నిత్యం అందుబాటులో ఉండడంతోటే ఆయనకు రాష్ట్ర కమిటీలు చోటు తగ్గిందని ఆ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. నూతనంగా ఎంపికైన కేబీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ... ఎంప్లాయిస్ యూనియన్ తనను గుర్తించి యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేయడం తనలో మరింత బాధ్యతను పెంచిందని ఆయన పేర్కొన్నారు. అదే బాధ్యతతో ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానన్నారు. తన ఎంపికకు సహకరిం చిన రాష్ట్ర, జోన్, రీజనల్ కమిటీసభ్యులకు, జిల్లాలోని ఆరు డిపోల కమిటీసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాయి బ్రాహ్మణుల అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యం..

**- జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు**



**రామగిరి మేజర్ న్యూస్:** నాయి బ్రాహ్మణుల అభివృద్ధి సీఎం చంద్రన్న తోనే సాధ్యం అని మరొక్కసారి రుజువైనది అని సత్యసాయి జిల్లా నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కే రామాంజనేయులు( బిగ్బాస్ )పేర్కొన్నారు.ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు నెలవారీ భృతిని రూ.25 వేలకు పెంచుతూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.20 వేల నుంచి రూ.25 వేలకు పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ – 44, 6–ఏ కేటగిరీ కింద దేవాలయాలలోని కేశఖండన లో పని చేస్తున్న వారికి వర్తించేలా జీవో జారీ చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు, కూటమి ప్రభుత్వానికి సత్యసాయి జిల్లా నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు.

## టూరిస్టులపై దాడి పిరికిపంద చర్య

**- మండల కన్వీనర్ గంగాధర్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన కాల్పులు పిరికిపంద చర్య అని మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గంగాధర్ ఖండించారు. శనివారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ పహల్గంలో ఉగ్రవాదులు టూరిస్టులను 30మందిని చంపడం మిగిలినవారు గాయాలు పాలవడం తమను ఎంతగానో దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. అయితే ఉగ్రవాదులపై కట్టడి చర్యలు తీసుకోవాలని కోరుతూ చనిపోయిన ప్రతి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. అదేవిధంగా గాయపడిన ప్రతి ఒక్కరు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. ఈ దాడుల్లో వివిధ రాష్ట్రాలలో వారే కాకుండా మన తెలుగు వారు కూడా ఉండడం చాలా బాధాకరమని వెంటనే కేంద్ర ప్రభుత్వాలు ఉగ్రవాదులను అణిచి వేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలా జరగడం అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం కేంద్ర ప్రభుత్వం తప్పిదానికి వస్తుందని ప్రశ్నించారు. వెంటనే దేశం మొత్తం ఉగ్రవాదులను అంతం చేయడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. ఇలాంటి దుర్ఘటనలు జరగడం బిజెపి ప్రభుత్వ వైఫల్యలేనని హెూంశాఖ అమీషా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



## మేడేను కార్మికులు ఘనంగా జరుపుకోవాలి

### - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మేడేను కార్మికులందరూ పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె రాజారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ నగర ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలను వెనక్కితీసుకోవాలన్నారు.కార్మికుల చట్టాలను సవరణలు చేయడం కార్పొరేట్లకు అనుకూల నిర్ణయమే అన్నారు.కేంద్రం తెచ్చింది లేబర్ కోడ్స్ కాదని కార్పొరేట్ కోడ్స్ అన్నారు.కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదన్నారు. కాంట్రాక్ట్,అవుట్సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. అసంఘటిత కార్మికుల సంక్షేమం పూర్తిగా విస్మరించారన్నారు. కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని కొనసాగించాలన్నారు. ఆ ఉద్యమ స్ఫూర్తితో జరుపుకుంటున్న మేడే ను అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు,సహాయ కార్యదర్శి రాజు,నాయకులు వెంకటేష్, భాషా, అక్బర్, కృష్ణానాయక్, దుర్గాప్రసాద్, మనోహర్, నాగరాజు, శివకృష్ణ, తిరుమలయ్య, రమేష్, బాబు పాల్గొన్నారు.

## ఆర్డిటి సేవలు యధావిధంగా కొనసాగించాలి.. సిపిఐ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ పునరుద్ధరిం చేందుకు చర్యలు చేపట్టాలి.. కరువు పీడిత ప్రాంతాలలో కల్పతరువు అని తాసిల్దార్ కి సిపిఐ వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్డిటి సేవలు యధా విధంగా కొనసాగించాలన్నారు. 1969 లో ఇన్సెంటి ఫెర్రర్, అంటే ఫెర్రర్ దంపతుల చేతుల మీదుగా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్ డి టి ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్థాపించిడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికం పోగొట్టడానికి సంపాదన అందరికి అందించడానికి పేదరిక నిర్మూలన కోసం ఏర్పాటుచేసిన సమస్త ఆర్ డి టి, లక్షలాదిమంది నిరు పేదలకు గృహాలు నిర్మాణం చేపట్టి జీవితాంతం జీవించేందుకు అవకాశం కల్పించిన గొప్ప సంస్థని సమాజ అభివృద్ధి కోసం మహిళలు, పిల్లలు, అంగవైకల్యం కలవారు, దళిత గిరిజన అనగారిన వర్గాలకు ఆర్థికంగా ఎంతగానో కృషి చేసినటువంటి సమస్త విద్యా, వైద్యం అందించి నిరుపేదలకు తోడుగా నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసమే పని చేసిన ఆర్డిటి ఇవాళ కేంద్ర ప్రభుత్వం ఫారెన్ కంట్రిబ్యూషన్ యాక్ట్ ఎఫ్ ఏ ఆర్ సి ను పునరుద్ధరించాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ ఆంజనేయులు , మండల కార్యదర్శి చలపతి, సిపిఐ నాయకులు రత్న బాయి, రామచంద్ర, పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని అమలు చేయాలని సిపిఎం రిలే దీక్షలు



కదిరి, మేజర్ న్యూస్ : అర్హులైన పేదలకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని, పట్టణంలో టిడ్కో లబ్ధి దారులకు తక్షణమే ఇళ్లను కేటాయిం చాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఎల్. నరసింహులు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పట్టణంలో అర్హులైన పేదలకు రెండు సెంట్లు, రూరల్ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పట్టణంలోని అమీన్ నగర్, న్యూ అమీన్ నగర్, కుమ్మర వాండ్ల పల్లి ప్రాంతాల్లో సచివాలయం , తహాసిల్దార్ కు ఇల్లు లేని పేదల వ్యక్తిగత అర్జీలు అందించామన్నారు. అర్జీలు ఇచ్చి రెండు నెలలు అవుతున్నప్పటికీ అధికారులు ఇంతవ రకు కనీసం అర్జీల విచారణ కూడా చేయలేదన్నారు. అదే విధంగా కదిరి పట్టణంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ల కోసం దాదాపు రెండు వేల మంది పేదల 25 వేలు,50 వేలు రూపాయల చొప్పున డబ్బులు చెల్లించారన్నారు. వీరికి ఇల్లు ఇవ్వకుండానే ఇంటి మీద అప్పు ఉందంటూ బ్యాంకులో డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నాయన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడి పదకొండు నెలలు అవుతున్నప్పటికీ ఎన్నికలప్పుడు ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీ నేటికీ కార్యరూపం దాల్చలే దన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టణ, గ్రామీణ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఆగిపోయిన టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పేదలను సమీకరించి వచ్చే నెల 5వ తేదీ పుట్టపర్తిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో నాయకులు సాంబశివ, బాబ్జాన్, ముస్తాక్, జగన్మోహన్, శాంతిభాయి, రామ్మో హన్, నారాయణ,రఫీ, ఉదయ్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్డిటి సంస్థను కాపాడుకునేందుకు ముందుకు రండి


### - 28న రౌండ్ టేబుల్ సమావేశానికి రాజకీయ నాయకులు, ప్రజాసంఘాలు తరలిరండి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ పిలుపు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈనెల 28న ఆర్.డి.టి. సంస్థ మనుగడపై రాజకీయాలకు అతీతంగా రౌండ్ టేబుల్ సమావేశానికి తరలి రావాలని మేధావులు, రాజకీయ నాయకులు, సభ్యుల కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ ఈనెల 28న సోమవారం స్థానిక జిల్లా పరిషత్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాలలో రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ (ఆర్ డి టి) చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రభుత్వానికి దీటుగా ఆర్డిటి సంస్థ అందిస్తుందన్నారు. అలాంటి సేవా దృక్పథంతో పనిచేస్తున్న ఆర్డీటి సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్టు కింద విదేశాల నుండి వస్తున్న నిధులకు గాను ఎఫ్ సి ఆర్ ఏ ని రెన్యూవల్ చేయనందువల్ల సంస్థ ఆర్థిక కష్టాలతో వారు నిర్వహించే విద్య, వైద్యం, మంచినీటి తదితర పథకాలను నిర్వహించలేకపోతుందన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు, కులసంఘాలు అందరూ ముక్తకంఠంతో ఆర్డీటికి కేంద్రం మినహాయింపును ఇవ్వాలని అభ్యర్థించవలసిన అవసరం ఉందన్నారు. ఆర్డీటిని కాపాడుకొనుటకు మేధావులు, నాయకులు హాజరై తమ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి లు పి నారాయణస్వామి, సి. మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జై రాజారెడ్డి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, నగర సహాయ కార్యదర్శి లు రమణయ్య, అలిపిర , రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి పి. రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీ లోని ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఎమ్మెల్యే పల్లె సింధుర మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పుట్టపర్తికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేసవిలో పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో నీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. మున్సిపల్ పరిధిలో 20 వార్డులు ఉంటే కనీసం ప్రజలకు అవసరమయ్యే త్రాగు కూడా అందించలేకపోవడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమేనని, అధికారుల కారణంగానే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పెద్ద కమ్మవారిపల్లి, నాగుల కట్ట, శిల్పారామం కాలనీ తదితర ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ఉన్నట్లు ప్రజల నుంచి తనకు ఫిర్యాదులు అందాయని కనీసం మున్సిపల్ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. మీ నిర్లక్ష్యం పై మున్సిపల్ శాఖ మంత్రి, ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల సొమ్ముతో వేతనాలు తీసుకుంటున్న మీరు కనీస బాధ్యతతో ప్రజల కోసం పనిచేయాల్సి ఉందన్నారు. పుట్టపర్తిలో ఎక్కడా త్రాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని సూచించారు. త్రాగునీటి కోసం మోటర్లు ఆదనంగా ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. శిల్పారామం కాలనీలో కొత్త బోరు వేసి 3 మాసాలు కావస్తున్నా బోరు మోటారు, పైపులు విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా ఉందని ఆ కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ ద్వారా సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చారు. త్వరగా విద్యుత్ కనెక్షన్ ఇస్తే మున్సిపల్ అధికారులు కొత్త మోటర్ ఏర్పాటుచేసి ప్రజలకు నీటిని సరఫరా చేస్తారని తెలిపారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందిస్తే తక్షణం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పుట్టపర్తి పట్టణంలోని ప్రధాన వీధులతో పాటు కాలనీలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండకుండా పుట్టపర్తిని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాదకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్య ధోరణితోనే పుట్టపర్తి మున్సిపాలిటీ పై నిత్యం ఏదో రూపకంగా ఫిర్యాదులు వస్తున్నాయని, స్థానిక కూటమి పార్టీల నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర దృష్టికి తీసుకువచ్చారు. ఇలాగైతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు తీవ్రంగా మందలించారు.

## పాస్‌బుక్ మంజూరు చేయాలంటూ సచివాలయంలో వినతి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామానికి చెందిన రైతు మహబూబ్ బాషాకు పట్టాదారు పాస్ బుక్ మంజూరు చేయాలని బాధితుడు తోపాటు ఎంవీ నరసింహులు, ధనంజయ సచివాలయంలో విఆర్ఓ ఆంజనేయులుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొంతలపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 1086-1 ,2,లో 3 ఎకరాల ప్రభుత్వ భూమికి 30 సంవత్సరాల క్రితం డి పట్టా మంజూరు చేశారని, అప్పటి నుండి ఆ రైతు ఆధీనంలోనే ఉన్నా రని, కానీ అప్పటి నుండి పట్టాదారు పాస్ బుక్ మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే గ్రామం లో 183బి4 లో చిత్తూరు జిల్లాకు చెందిన ప్రేమలత ధనికురాలుకి డి. పట్టా ఇవ్వడంతో పాటు పట్టాదారు పాస్ బుక్ కూడా మంజూరు చేస్తున్నారని.. ఎలా చేస్తున్నారన్నారు. ధనికలుకో న్యాయ మా? పేదవారికి ఒక న్యాయమా? అని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఉన్నతి అధికారులు పరిశీలించి నాకు పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరారు.

## ఆర్డిటి సేవలు యధాతథంగా కొనసాగించేలా ప్రభుత్వం చూడాలి



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఆర్డిటి సంస్థ సేవలను కేంద్ర ప్రభుత్వం రెన్యూవల్ చేయాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ బి. రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్డిటి సేవలు నిలిపివేత చాలా బాధాకర విషయం ఇప్పటికైనా ఆర్‌డిటి సేవకు విదేశాల నుంచి వచ్చే నిధులు కేంద్ర ప్రభుత్వం అడ్డుక నీ మోసం చేసింది. కాబట్టి రెగ్యురేషన్ అనుమతులు పునరుద్ధరణను కొనసాగించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేస్తూ దళిత గిరిజనుల పేద ప్రజలు ప్రమాదం పడే అవకాశాలు ఉన్నాయి ఇప్పటికైనా ఆర్‌డి టి సేవలను కాపాడే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంపూర్ణంగా కోరుకుంటూ ఆర్ డి టి నిధులు 500 కోట్లు పైగా బడ్జెట్ విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత,గిరిజన నాయకులు, మాల మహానాడు నాయకులు రామంజి, గోవిందు, రమేష్, నాగేంద్ర, నాయకులు పాల్గొన్నారు.

## ఈ వాహనం ఎవరిది.?

### - నాలుగు రోజులుగా కర్ణాటక సరిహద్దుల్లోనే ద్విచక్రవాహనం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల, కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఓ ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. ఈ ద్విచక్ర వాహనం (స్కూటీ) నంబర్ ఎ 03 హెచ్ ఎక్స్ ఎక్స్ 3097 బిటి రోడ్డు పక్కన గత నాలుగు రోజులు వదిలి వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ ద్విచక్ర వాహనం అక్కడ ఉండడం వల్ల కర్ణాటక, ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజలు చూస్తూ పోతున్నారే తప్ప.. దానికి సంబంధించిన వారు రాక పోవడంతో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ద్విచక్రవాహనం తప్ప ఎలాంటి ఆనవాలు కనిపించడం లేదు. అయితే ఈ విషయం ను లేపాక్షి పోలీసులకు కొంతమంది సమాచారం. వారు కూడా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోయారని తెలు స్తోంది. నాలుగు రోజులుగా ద్విచక్ర వాహనం వుండడం పట్ల పలు అనుమా నాలకు దారితీస్తోంది. పోలీసులు దీనిపై దృష్టి సారించాల్సివుంది.

## తహసీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు




లేపాక్షి, మేజర్ న్యూస్ : ప్రస్తుతం వేసవి కాలం సందర్భంగా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకూడదనే.. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయగా.. తాసిల్దార్ సౌజన్య లక్ష్మి చలివేంద్ర ను ప్రారంభించారు. తహసీల్దార్ కార్యాలయాని కి మండల వ్యాప్తంగా ఉన్న వారి పనులపై వస్తుంటారని, వేసవి కావడంతో సాగినీటి కోసం ఇబ్బందులు పడకూ డదన్న ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామని పేర్కొన్నారు. అలాగే పక్షుల సైతం నీటి కోసం ఇబ్బందులకు పడగొడుతున్న ఉద్దేశంతో కార్యాలయ సమీపంలోనే తాగునీటి తొట్టెలను ఏర్పాటు చేసి నీటిని నింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బందితోపాటు వీఆర్వోలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన ర్యాలీ..

### - హాజరైన ప్రకృతి వ్యవసాయ అధికారులు, రైతులు



మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొత్తలం, టీడీపల్లి, ఏఆర్ రొప్పం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ అధికారులు రైతులతో కలసి శనివారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ చేపట్టారు. తొలుతగా కొత్తలం గ్రామంలోని మంజునాథ్ అనే రైతు పొలం వద్ద 400 లీటర్ల ద్రవ జీవామృతం ను రైతులకు డెమో ద్వారా చేసి చూపించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై గ్రామస్తులతో వారు నిర్వహించిన ర్యాలీలో భాగంగా ప్రకృతి వ్యవసాయం పద్ధతుల గురించి నినాదాలు చేస్తూ గ్రామంలో తిరుగుతూ ప్రజలకు రైతు లకు, మహిళలకు ప్రకృతి వ్యవసాయం గురించి వివరిస్తూ, అవగాహన కల్పించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ పోస్టర్లను గోడలపై అంటించి, ప్రకృతి వ్యవసాయం దాని ఉపయోగాలు గురించి వారు ప్రజలకు వివరించారు. . అనంతరం గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రజల ముఖాముఖి కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ,. రైతులు ప్రకృతి వ్యవసాయంలో పంటలు పండించడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని అదేవిధంగా ప్రజలకు మెరుగైన ఆహారాన్ని అందించవచ్చునన్నారు. అనంతరం పిఎండిఎస్, ఎటిఎం మోడల్, కిచెన్ గార్డెన్ ,ఏ గ్రేడ్ మోడళ్ల గురించి వారు రైతులకు మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంటిఎల్ రమేష్, యూనిట్ ఇంచార్జ్ మంజునాథ్, డిఎంఎంటిఎస్ కమ్యూనికేషన్ విభాగం నుంచి మల్లీశ్వరి మరియు కీర్తన , ఎస్ ఆర్ కె బిందు, డి ఎం ఎం టీ లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిపై దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..

### - చిన్నారికి తీవ్ర గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని వనమిత్ర వద్ద రోడ్డు దాటుతున్న నందు అనే చిన్నారిపై ఆర్టీసీ బస్సు దూసుకెల్లడం తో చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. వనంత్ర సమీపంలో ఉన్న జాతీయ రహదారిని దాటుతుం డగా ఒక్కసారిగా వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు దూసుకుని రావడంతో అతని కాలు పూర్తిగా నుజ్జునుజుగా మారింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారిని 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతనిని పరీక్షించిన వైద్యులు ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందన్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉగ్రవాదులు మానవత్వానికి శత్రువులు

### - పర్యాటకులపై జరిగిన దాడి చాలా బాధాకరం - దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం - నగర మేయర్ మహమ్మద్ వసీం




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఉగ్రవాదులు మానవత్వానికి శత్రువులని కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన అత్యంత దారుణమైన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. పర్యాటకులపై తీవ్రవాదులు జరిపిన దాడి యావత్ ప్రపంచాన్ని కలచివేసిందని ఇలాంటి చర్యలకు పాల్పడిన ఎవరిని వదిలిపెట్టకుండా వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అమాయకులైన 26 మంది పర్యాటకులను అత్యంత దారుణంగా కాల్చి చంపడం 20 మంది గాయపడిన సంఘటన అత్యంత బాధాకరమన్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సంఘటనలో గాయపడిన వారందరికీ వారికి తోడుగా ఉండాల్సిన బాధ్యత యావత్ భారతదేశంపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ సంఘటనకు సంబంధించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సరిహద్దు ప్రాంతాలలో ఉన్న దేశాలు వారు తమ మాతృభూమిపై అమాయకులను ఇలా అత్యంత దారుణంగా హతమార్చడం ఎంతో దురదృష్టకరమని ఆయన తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ దురాగతానికి పాల్పడిన వారు ఎంతటి వారినైనా కేంద్ర ప్రభుత్వం వారిని ఎలాంటి పరిస్థితులలోనూ వదిలిపెట్ట వలసిన పరిస్థితి ఉండరాదని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ వారిని వెతికి గతంలో ఎన్నడూ లేని విధంగా వారిని శిక్షించడం జరుగుతుందని ఆయన చెప్పడం చాలా గర్వకారణమని తెలిపారు. ఇలాంటి దురాగతానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. గతంలో ఊరి, పుల్వామా ఘటనలు జరగడం అప్పటిలోనే కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీల అత్యవసర సమావేశాన్ని నిర్వహించి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారన్నారు. పహల్గాం సంఘటన జరిగిన తరువాత అత్యవసర సమావేశాన్ని గురువారం నిర్వహించారని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో నిర్వహించడం దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడం ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలన్నారు. సంఘటన జరిగిన ప్రాంతంలో భద్రత చర్యలను మరింతగా పెంచాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో భద్రతా బలగాలను పెద్ద సంఖ్యలో మొహరించి అక్కడికి వచ్చే పర్యాటకులకు పూర్తి భరోసాను కల్పించాలని కోరారు. పర్యాటకులపై ఇలాంటి ఘాతుకానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా కులం మతం ఆలోచించకుండా వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. మెరా భారత్ మహాన్ హిందూ ముస్లిం భాయి భాయి అని, ఇస్లాం శాంతియుతంగా ఉండాలని చెపుతోందిని అమాయకుల ప్రాణాలు తీసే ఇలాంటి దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్, అనిల్ కుమార్ రెడ్డి, కమల్ భూషణ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుళ్లాయి స్వామి, కాకర్ల శీనా పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల వసతి గృహాలపై ఇంత నిర్లక్ష్యమా?

### - పరిశుభ్రత లేక విద్యార్థుల గదుల్లో ఎలుకలు వెళ్లి కరుస్తున్న పట్టించుకోరా?
### - బాధ్యతారహితంగా వ్యవహరించిన కె ఎస్ ఎన్ కళాశాల ప్రిన్సిపల్, అధికారులపై చర్యలు తీసుకోవాలి
### - వైయస్సార్ విద్యార్థి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు డిమాండ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పేద విద్యార్థులు చదువుకుంటున్న వసతి గృహాల పై శ్రద్ధ, అధికారుల పరవేక్షణ ఏ విధంగా ఉందో కె ఎస్ ఎన్ డిగ్రీ వసతి గృహంలో విద్యార్థినిలపై ఎలుకల దాడి ఘటన చూస్తుంటే అర్థమవుతుందని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం వారు కె యస్.న్ ప్రభుత్వ బాలికల కళాశాలకు వెళ్లి వసతిగృహంలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలపై ఎలుకలు వచ్చి కరచిన ఘటనపైన వైయస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు చం కళాశాలలోకి వెళ్లి విద్యార్థులతో, కళాశాల యాజమాన్యంతో మాట్లాడారు ఘటన గురించి విచారించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కే ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల వసతి గృహంలో వందలాదిమంది గ్రామీణ విద్యార్థినిలు వసతి పొందుతూ చదువుకుంటున్నారని, ఇక్కడ గదులలో పరిశుభ్రత లేకపోవడంతోనే ఎలుకలు గదిలోకి వస్తున్నాయని, ఈ విషయంపై కళాశాల ప్రిన్సిపల్, వసతి గృహ అధికారులు ఎందుకు అటువైపు తొంగి చూడకుండా నిర్లక్ష్యంగా వహించారని ప్రశ్నించారు. ఒకేసారి పదిమంది పైన ఎలుకలు కరిచాయంటే.. పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు మెరుగైన విద్య వసతి కల్పిస్తున్నామని మాటలు చెబుతున్నారు తప్ప క్షేత్రస్థాయిలో పరిస్థితిలో దీనంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఏదైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని.... పేద విద్యార్థులపై ఇంత నిర్లక్ష్యం పనికిరాదని, ఈ ఘటనపై కనీస స్పందన కూడా లేకుండా స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్ ఉండడం దేనికి సంకేతమని అని ప్రశ్నించారు. కళాశాల వసతిగృహం సంఘటన పై ఒక కమిటీ ఏర్పాటు చేసి , కళాశాల లో బాధితరాహిత్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం,మహిళా విభాగం నగర అధ్యక్షులు కైలాస్, చంద్రలేఖ, వెంకట్, రాహుల్ రెడ్డి, నవాజ్, బాలు, రాంభూపాల్ రెడ్డి, సూర్య,గంగ శివుడు,రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయండి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ ఎస్ వెంకటేష్ బ్యా ల్ల అంజి పేర్కొన్నారు. వారు శనివారం పుట్టపర్తి మండల పరిధిలోని అగొండపాలెం గ్రామంలో పేదరికం నిర్మూలన చేయాలని, సిపిఎం పిలుపుమేరకు, ప్రభుత్వాలు మారుతున్న ప్రభుత్వ విధానాలు మారలేదని ఆయన అన్నారు . ఈ సందర్భంగా అగొండ పాలెంలో విద్య వైద్యం ప్రజలకు దూరమైందన్నారు . వైద్య సేవలు అందడంలో జాప్యం జరుగుతుందని, గర్భవతులు బాలింతలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని, వలసలను నివారించేందుకు ఇటీవల కలెక్టరేట్ ఎదురుగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేశామని కానీ ప్రభుత్వాలు, అధికారులు స్పందించటం లేదని కావున ప్రజలు చైతన్యమై ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పట్ల సిపిఎం నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజల పక్షాన ఉంటుందని తెలిపారు.